సత్యం శివం సుందరం
శ్రీ సరస్వతీ విద్యాపీఠము

# స్ఫూర్తి

విద్యావిషయక మాస పత్రిక

సంపుటి : 50 సంచిక : 01 వెల : రూ. 18/- పుటలు : 36

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, పుష్య-మాఘ మాసములు జనవరి : 2026




## స్వాతంత్ర్య సమర వీరుడు

## బిర్సా ముండ 150వ జయంతి ఉత్సవములు




**నిర్మల్ :–** మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకోవాలని విశ్రాంత ఉపాధ్యాయుడు సామన్‌పల్లి రాఘవులు స్థానిక బుధవార్‌పేట శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలకు రూ.25 వేల విలువైన సీసీ కెమెరాలను అందజేశారు. సమితి అధ్యక్షుడు డా॥ కూన ప్రవీణ్, పాఠశాల అధ్యక్షుడు శ్రీ ముప్పిడి రవి, కార్యదర్శి శ్రీ ముధుల్‌కర్ శ్రీకాంత్, ప్రబంధకారిణి, ప్రధానాచార్యులు పాల్గొన్నారు.




సదాశివపేట:– శ్రీ సరస్వతీ శిశుమందిర్ సదాశివపేట పాఠశాల విద్యార్థులకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ KCGF అధికారుల సమావేశంలో అరుణ్ గుప్తా ఫౌండేషన్ వారు ఐదు మంది విద్యార్థులకు నిర్వహణ సహాయ నిధి క్రింద  68,000 రూపాయల చెక్కును సదాశివపేట పాఠశాల ప్రధానాచార్యులు తమ్మలి సంగమేశ్వర్ గారికి అందజేశారు. ఈ సమావేశంలో పాఠశాల అధ్యక్షులు నిజాంపురం  శ్రీ అశోక్, ఉపాధ్యక్షులు శ్రీ సరాప్ శ్రీనివాస్, కోశాధికారి శ్రీ శరత్ చంద్ర, కార్యదర్శి తంగడిపల్లి లక్ష్మణ్ మరియు సభ్యులు గందిగి రాజు  గారు, బవెన్ను ప్రమోద్, ఉల్లిగడ్డల నాగన్న, పాఠశాల  ప్రధానాచార్యులు  పురం రజనీ పాల్గొన్నారు.

# స్ఫూర్తి

విద్యావిషయక మాస పత్రిక

కలియుగాబ్ది-5127, శాలివాహన శక సం. 1947, శ్రీ విశ్వావసు నామ సంవత్సరం పుష్య-మాఘ మాసములు

సంపుటి : 50, సంచిక : 01 , జనవరి 2026 , పుటలు : 36, వెల : రూ.18/-



సంపాదకులు

**డా॥ అన్నదానం వేం. సుబ్రహ్మణ్యం**

ప్రచురణ కర్త

**పసర్తి మల్లయ్య**

**సంపాదకమండలి**

రావుల సూర్యనారాయణ

రమా విశ్వనాథన్

గోపగోని సప్తగిరి

అన్నావర్జుల శ్రీనాథ్

పతకమూరి శ్రీనివాసరావు



**ముద్రణ**

సాయి లిఖిత ప్రింటర్స్, ఖైరతాబాద్,
హైదరాబాద్-500004

**డి.టి.పి.**

**స్ఫూర్తి గ్రాఫిక్స్**

శ్రీ సరస్వతీ విద్యాపీఠము,
ఖైరతాబాద్, హైదరాబాద్ - 500004

**స్ఫూర్తి చందా వివరములు**

**స్ఫూర్తి వార్షిక చందా రూ॥ 220-00 లు**

యం.ఓ./ డి.డి. ద్వారా
శ్రీ సరస్వతీ విద్యాపీఠము పేరున
క్రింది చిరునామాకు పంపగలరు.



**శ్రీ సరస్వతీ విద్యాపీఠము**

ఇ.నెం. 6-3-597/ఎ/7,
వేంకటరమణ కాలనీ,
ఖైరతాబాద్, హైదరాబాద్ - 500 004.

ఫోన్ : 040-23316160, 23316084

**e - mail :sphoortissvp@gmail.com**


## అమృతవాణి

శ్లో॥ వివేక స్పృహ సంపత్యా వినయో విద్యయా సహ ।
ప్రభుత్వం ప్ర శ్రయోపేతం, చిహ్నమేతత్ మహాత్మనామ్ ॥

**భావము :** మహాత్ములైన వారికి సంపదతో పాటు వివేకముంటుంది. విద్యతోపాటు వినయం కలుగుతుంది. అధికారముతో పాటు మర్యాదా లక్షణం కూడ అనగా ఇతరులను గౌరవించే స్వభావం అలవడుతుంది. మహాత్ముడనడానికివి లక్షణాలు.

## ఈ సంచికలో . . .


| | |
|---|---|
| సంపాదకీయము | ... 04 |
| బిర్సా ముండా | ... 05 |
| సంక్రాంతి సంబరాలు | ... 07 |
| ఇంటి తిండిని స్వాగతిద్దాం!! | ... 09 |
| సప్తశక్తులు | ... 11 |
| మానవ శరీర యంత్రం | ... 15 |
| చిత్రమాలిక | ... 17 |
| శిశుమందిర్ బాలలు గీసిన చిత్రాలు | ... 21 |
| లోకజ్ఞానం - 206 | ... 22 |
| "అక్షరాభ్యాసం" ఎక్కడ ? | ... 23 |
| చదవడం-ఒక మంచి అలవాటు | ... 25 |
| 'అటల్ టింకరింగ్ ల్యాబ్" ద్వారా శిశుమందిర్ విద్యార్థుల ఆవిష్కరణలు | ... 27 |
| పుస్తక దీపాలు! | ... 29 |
| వార్తలు | ... 33 |



Printed & Published by **Pasarti Mallaiah** on behalf of Sri Saraswathi Vidya Peetham (Owner) and Printed at **Sai Likhita Printers**, # 6-2-959, D.B.Hindi Prachar Sabha Complex, Khairatabad, Hyd - 500004 and Published at Sri Saraswathi VidhyaPeetham, # 6-3-597/A/7, Venkataramana Colony, Khairatabad, Hyd - 500004 (Publication Place) Editor : **Dr. Annadanam Venkata Subrahmanyam.**

## ఏఐ మాయాజాలం

ప్రపంచాన్ని నేడు సాంకేతికత నడిపిస్తోంది. అందులో ఏఐ వంటి ఆధునిక సాంకేతికతను అన్ని వ్యవస్థల్లో అనివార్యం చేసుకుంటున్నారు. ఏఐ లేకుండా ఒక్క అంగుళం కూడ ముందుకు కదలలేని పరిస్థితి వస్తోంది. కాలానుగుణంగా ఆధునికతను ఆహ్వానించాల్సిందే. అయితే అది దుర్వినియోగం కాకుండా జాగ్రత్తపడాల్సిన అవసరం నేడు చాలా ఉంది. ఏఐ సాంకేతికతలో కొత్త కొత్త ఆవిష్కరణలెలా వస్తుంటాయో వాటిని తమ స్వార్థానికి వాడుకునే కేటుగాళ్ళు, మోసగాళ్లు కూడ కాచుకుని కూర్చొని ఉంటున్నారు. దానివల్ల ప్రజల బాంక్ అకౌంట్లు ఘరానా దోపిడీకి గురవుతున్నాయి. జేబులు ఖాళీ అవుతున్నాయి. పరువు ప్రతిష్ఠలు కోల్పోతున్నవారు కొందరైతే వ్యక్తిగత గోప్యతను పోగొట్టు కుంటున్న వారు ఇంకొందరు. మరికొన్ని సందర్భాల్లో దేశభద్రతకే ముప్పు ముంచుకొస్తున్నది.

ఈ మధ్యకాలంలో రాజ్యసభ సభ్యురాలు సుధామూర్తి గారు, ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి, ప్రముఖ వ్యాపార వేత్త ముఖేష్ అంబానీలు చెప్తున్నట్లుగా ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నట్లుండే డీప్ ఫేక్ వీడియోలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అయ్యాయి. ఇది నిజమని నమ్మిన వారిలో ఇద్దరు వ్యక్తులకు కోటిరూపాయలు హారతి కర్పూరంలా హరించుకు పోయాయి. ఈశా ఫౌండేషన్ అధినేత ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త జగ్గీ వాసుదేవ రూపంలో వచ్చిన ఒక దొంగ వీడియో మాయాజాలంలో పడిన ఒక భక్తురాలు 3.7 కోట్లు పోగొట్టుకున్నారు. నిన్న మొన్న ఒక పోలీసు అధికారి కూడ తిరుపతిలో ఉన్న ఒక వ్యక్తి మాటలు నమ్మి 1.50 లక్షలపైగా సొమ్ము పోగొట్టుకున్నారని వార్త. సైబరు నేరగాళ్ళ సంఖ్య నానాటికీ పెరుగుతోంది. ఇందుకు ఎవరూ మినహాయింపు కానిరీతిలో జరుగుతున్నాయి. చివరకు ప్రధాని నరేంద్రమోదీ, చంద్రబాబు నాయుడు, రేవంత్‌రెడ్డిల ఫేక్ వీడియోలు కూడా బయటకు వచ్చాయి. దేశాభివృద్ధికి ఉపయోగపడవలసిన టెక్నాలజీ ఇలా నకిలీల బారిన పడటం, మోసాలకు, దుర్మార్గాలకు వినియోగించబడడం ఆందోళనకర విషయమే. వీటిని సాధనాలుగా చేసుకున్న సమాజ ద్రోహుల ఆటకట్టించవలసిన అవసరమెంతో ఉంది.

ఒక పక్క డీప్ ఫేక్ వీడియోలు మరోపక్క ఆన్‌లైన్‌లో మహిళలపై లైంగిక వేధింపులు జతకావడంతో అభద్రతాభావం పెరుగుతోంది. సాంకేతికతను అవసరమైనంత వరకే వినియోగించుకుంటూ తగినంత దూరంలో ఉండటం కూడ ఒక పరిష్కారంగా భావించవచ్చు. మనదేశంలో 90 కోట్ల మందికి పైగా అంతర్జాలం వాడుతున్నారు. 49 కోట్ల మందికి పైగా సోషల్ మీడియా అకౌంట్లు ఉన్నట్లు వార్త. వీరిలో మూడొంతులుపైగా డీప్‌ఫేక్ వీడియోలు చూసినట్లు మెకాఫీ సంస్థ అధ్యయనంలో వెల్లడైంది.

డీప్‌ఫేక్‌లు సమాజానికి చెరుపు చేస్తున్నందువల్ల దీనిని అడ్డుకోవడానికి ప్రభుత్వం పటిష్ఠమైన చట్టాన్ని తెచ్చి నేరస్థులను కఠినంగా శిక్షించాలి. ప్రజలు కూడ స్వీయ నియంత్రణలో ఉంటూ సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ దుర్వినియోగమయే సందర్భాలకు దూరంగా ఉంటుండాలి. చూసినది, విన్నదల్లా నిజమనే భ్రమలో పడకుండా అంతర్జాల మాయాజాలంలో చిక్కుకోకుండా జాగ్రత్త వహిస్తుండాలి. పిల్లల్ని, యువతను వీటికి తగినంత దూరంగా ఉంచుతూనే సముచితమైన వాటికి వినియోగించుకునేలా ప్రణాళిక తయారుచేసుకోవాలి. **వినదగునెవ్వరు చెప్పిన వినినంతనె వేగ పడక** అన్నట్లుగా ఫేక్‌వీడియోలు, ఆడియోలు చూసి, కంగారుపడి, భ్రమభ్రాంతుల్లో పడి మోసపోకుండా నిదానంగా ఆలోచించి తగిన ప్రభుత్వాధికారులకు తెలియజేసి జాగ్రత్త పడటమే బుద్ధిమంతుల లక్షణం. ★

ముఖ చిత్రకథనం

# స్వాతంత్ర్య వీరుడు

# బిర్సా ముండా

150వ జయంతి



- డా॥ అన్నదానం వేం.సుబ్రహ్మణ్యం

**నే**టికి 150 సం॥ల క్రితం తినడానికి తిండిగింజలు లేని, కట్టుకోవడానికి సరిగా బట్టలుకూడ లేని ఒక నిరుపేద కుటుంబంలో వెదురు బొంగులతో కట్టిన పూరి గుడిసెలో 1875 నవంబరు 15న జన్మించిన దీన జనోద్ధారకుడు, దేశభక్తుడు బిరసా ముండా. ఊరంతా మనలననుద్ధరించగల మహాపురుషుడు మన ఛోటా నాగ్‌పూర్ ప్రాంతంలో జన్మించాడని పొంగిపోయారు. తల్లి మనసులో ఒక మూలన నా కొడుకొక దివ్య పురుషుడవుతాడు. తోటి ప్రజలనుద్ధరిస్తాడు. ఈ తెల్ల దొరతనాన్ని జర్మను మిషనరీలను తన్ని తరిమివేయగల సమర్థుడవుతాడనే ఆశ మెరుస్తుండేది. దానికనుగుణంగానే పెంపకం సాగించింది. పశువుల కాపరిగా అతని బాల్యం ప్రారంభమైంది. ముఖంలో గొప్ప తేజస్సు ఉట్టిపడుతుండేది. పశువులను వాటిదారికి వాటిని ఒదిలేసి, వేణుగానమభ్యసిస్తూ నిష్ణాతుడైనాడు. అప్పుడప్పుడు లీనమై పోతుండేవాడు. ఇంతలో పినతల్లి ఇంటివద్ద పెరుగుతున్న బిరసాను తండ్రి సుగన తీసుకు వచ్చి బురుజులో జర్మన్ మిషనరీలు నడుపుతున్న పాఠశాలలో ప్రైమరీ తరగతిలో చేర్చాడు. పేదరికాన్ని భరించలేని బిరసా తండ్రి బాప్టిజం పుచ్చుకొని ఇంటిల్లపాదికీ బాప్టిజం ఇప్పించాడు. పై చదువుల కోసం చాయిబాసాలో లూథరన్ మిషన్ నడుపుతున్న స్కూలుకు మారాడు. అక్కడే క్రైస్తవులకు తంత్రాలను గమనించాడు బిరసా. తెల్ల దొరలు, మిషనరీలు ఒకే తాను గుడ్డ ముక్కలంటూ ఫాదర్ డాక్టర్ నట్రోత్‌ను గట్టిగా ఎదిరించి మాట్లాడాడు. కోల్ వనవాసీ సమాజం పీడనకు గురవుతున్న దృశ్యాన్ని కళ్ళారా చూశాడు. తెల్ల వాళ్ళు, జమిందారులు, దళారులు ఒక్కటై కోల్ వనవాసీయులను పీడించేవారు. వనవాసీయుల శ్రమజీవనము, వారు చెల్లించే పన్నులే బ్రిటిష్ వారి చుట్టా బీడీలకు, భోగ, విలాసాలకుపయోగపడుతుండేవి. కోల్ వనవాసీయులను వెట్టి చాకిరీకి ఉపయోగించుకునే వారు. ఈస్టిండియా కంపెనీ అధికారులు ఆడింది ఆటగా, పాడింది పాటగా సాగించుకునే వారు. వనవాసీయుల మనో భావాలనే మాత్రం గౌరవించక అత్యంత క్రూరంగా ప్రవర్తించేవారు. వనవాసీయులను దొంగలు, బందిపోటులు, అడవి మృగాలని పిలుస్తూ అవమానపరుస్తుండే వారు. ముండా తెగ వనవాసీయులు తరతరాలుగా అనుభవిస్తూ వస్తున్న భూములపై హక్కులను కాలరాచి అటవీ చట్టం పేరుతో కొత్త కొత్త పద్ధతులను ప్రవేశ పెట్టారు. వాళ్ళ భూములను లాక్కునే వారు. లేదంటే శిస్తు వసూలు చేసేవారు. భూముల మీద కూడ వారిదే పెత్తనం. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల నెదుర్కొంటున్నప్పుడే క్రైస్తవ మిషనరీలు రంగ ప్రవేశం చేసి మిమ్మల్ని ఉద్ధరించడానికి సువార్త వాణిని వినిపిస్తామని, కూడు, గూడు, గుడ్డ అందిస్తామని ప్రచారం చేస్తూ ఒక చేత నోట్ల కట్ట మరో చేత శిలువ పట్టుకొని ఉప్పెనలా ఆ వనవాసీ ప్రాంతాన్ని ఆక్రమించారు.

అటవీ ప్రాంతంలో వనవాసీ సమూహాలకు ముఖ్యుడుగా ఉన్నవారిని ముండాలని పిలిచేవారు. అలా కొంతమంది ముండాలుండేవారు. ఆంగ్లేయులు వచ్చాక వారికి పాలనాధికారాలు లేకుండా చేశారు. కేవలం చిన్న చిన్న ఆగడాలు తీర్చడానికి పంచాయతీ వ్యవస్థ ఉండేది. అక్కడ తీర్పు సంతృప్తికరంగా లేకపోతే పైశ్రేణి పంచాయితీ వ్యవస్థ ఉండేది. అక్కడ తీర్పు సంతృప్తికరంగా లేకపోతే పై శ్రేణి పంచాయతీకి వెళ్ళేవారు. అది ఆంగ్ల దొరల చేతిలో ఉండేవి. అలాగే వనవాసీయులు తమ తమ పొలాల్లో తామే కూలీలుగా మారి పోయారు. దాంతో వనవాసీయుల్లో అసంతృప్తి ఆగ్రహం నింగికెగసింది. తమను తామెలా రక్షించుకోవాలి ? అనే ఆలోచనలో పడ్డారు. వనవాసీయుల్లో ప్రతి ఘటన మొదలైంది. అదను చూసి క్రైస్తవ మిషనరీలు మతం మారితే

వాళ్ళ బాగోగులను క్రైస్తవులే చూసుకుంటారని ప్రచారం మొదలు పెట్టారు. ఆశలు చూపి మతం మారుస్తున్నారు. మతం మారిన వారి భూముల జోలికి వెళ్ళకుండా, రక్షణ కల్పిస్తూ ఆంగ్ల అధికారులు వ్యవహరించారు. మతం మారని వారికి ఆ సౌకార్యాలుండేవి కావు. వారంతా యేకమై తమ హక్కుల పరిరక్షణ కోసం 1858 లో ఉద్యమం లేవ దీశారు. భారతదేశ చరిత్రలో అదే **సర్దారీ లడాయిగ** ప్రసిద్ధి వహించింది. బిర్సా ముండా మనస్సుపై ఈ ఉద్యమం గొప్ప ప్రభావాన్ని కలిగించింది. చెరగని ముద్రవేసింది. విదేశీ పాలకుల కారణంగా మొత్తం వనవాసీ సమాజం కష్టాలపాలైంది. బిర్సా కుటుంబానికి కూడ ఆ కష్టాలు తప్పలేదు. బిర్సా కుటుంబ సభ్యులందరూ క్రైస్తవ మతాన్ని అసహ్యించుకున్నారు. వ్యతిరేకించారు.

బిర్సా ముండాకు గోడ్‌బేడా గ్రామంలో జమిందార్ జగ్‌మోహన్ సింగ్ వద్ద గుమాస్తాగా పనిచేస్తున్న ఆనంద్ పాండేతో పరిచయమైంది. క్రమంగా అది స్నేహంగా మారింది. ఆనంద్ వైష్ణవ మతస్థుడు. రామాయణ, భారత భాగవతాది కథలు బిర్సాకు చెప్తుండేవాడు. బిర్సాకు అతని పట్ల గురుత్వ భావన, హిందుత్వం పట్ల విశ్వాసం కలిగింది. ఆనంద్ పాండే ఇంటికి తరచుగా వస్తుండే వైష్ణవ సన్న్యాసిచే ప్రభావితుడైనాడు. భక్తి భావన మరింత బలపడింది. సర్దారీలడాయి పోరాటంలో క్రియాశీల కార్యకర్తగా తయారయ్యాడు. గ్రామ గ్రామాన్ని తిరుగుతూ ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా ప్రచారం చేసి జన సమీకరణ చేసే పనిని చేబట్టాడు. విదేశ కబంధ హస్తాల నుండి దేశాన్ని విముక్తం చేయడమే అతని లక్ష్యమైంది. క్రమంగా బిర్సా మూలికా వైద్యంలో అవగాహన పెంపొందించుకున్నాడు. స్వప్నంలో సింగ్ భోంగా దర్శనమైంది. దివ్య శక్తి లభించినంత బలం కలిగింది. మూలికా వైద్యంలో నిష్ణాతుడయ్యాడు. తండోపతండాలుగా ప్రజలు అతని దగ్గరకు వెళ్ళేవారు. అందరి కష్టాలు కూడ తీర్చేవాడు. బిర్సా అద్భుత శక్తులు కల దివ్య పురుషుడుగా ప్రజలు చెప్పుకోవడం ప్రారంభించారు. క్రైస్తవ ఫాదరీలు కూడ అతని అద్భుత శక్తులకు ఆశ్చర్యపడ్డారు. వనవాసీల్లోని ఉరావ్, ముండా, ఖడియా మొదలైన అన్ని తెగల వారికి బిర్సా ఆరాధ్యుడైనాడు. భగవాన్ బిర్సా ముండాగా ప్రసిద్ధి కెక్కాడు.

బిర్సా ముండా తన దగ్గరకు వస్తున్న సమూహాలలో స్వాతంత్ర్యజ్వాలను రగిలించడం ప్రారంభించాడు. మన మందరం ఏకమై నిలుద్దాం! విక్టోరియా రాణి పాలనను అంతం చేద్దాం! అని నినదించాడు. వనవాసీయులలోని మూఢ నమ్మకాలను తొలగించే ప్రయత్నం చేస్తూ సంస్కర్తగా నిలిచాడు. వనవాసీ సమాజమంతా యేకమై బిర్సా ముండా బాటలో నడుస్తున్నారు. చుట్టు పక్కల ఉన్న పోలీసు ఠానాల వారు ఒక సన్యాసి వనవాసీలలో విప్లవం లేవదీస్తున్నాడని బ్రిటిష్ వారికి నివేదికలు పంపారు. ఇంతలో బ్రిటిష్ వ్యతిరేక ఆందోళనలో భాగంగా బిర్సా సహాయ నిరాకరణ ఉద్యమానికి పిలుపు నిచ్చాడు. పొలాల్లో విత్తనాలు నాటవద్దని పిలుపు నిచ్చాడు. 1895 ఆగష్టు 8న బ్రిటిష్ వాళ్ళు బిర్సాను బంధించడానికి చవ్‌కద్ గ్రామానికి వెళ్ళారు. ఒక్కసారిగా ప్రజలు బ్రిటిష్ అధికారులను చుట్టు ముట్టారు. వాళ్ళు కాలిక బుద్ధి చెప్పారు. తరువాత రోజు పక్క గ్రామంలో కొత్తగా క్రైస్తవ మతం పుచ్చుకున్న వారిని వెంట బెట్టుకొని వచ్చారు. తీరా వాళ్ళు కూడ అక్కడకు వచ్చాక బిర్సాకు మద్దతుగా నిలిచారు. బ్రిటిష్ కుతంత్రాలను ఎదిరించాలన్నా, వాళ్ళను ఈ దేశం నుండి తరిమి గొట్టాలన్నా రక్తపాతం తప్పదని బిర్సా తన అనుయాయుల వద్ద ప్రకటించాడు. బ్రిటిష్ అధికారుల ఆదేశాలతో జిల్లా ఎస్.పి.జి.ఆర్.కె. మియార్స్ కొందరు ఫాదరీలతో, పోలీసులతో స్థానిక జమిందారు సహాయంతో చల్‌కద్ చేరి గుట్టు చప్పుడు కాకుండా బిర్సా ఇంటికి చేరి బంధించారు. సంకెళ్ళు తగిలించారు. రాంచీ జైల్లో బంధించారు. బిర్సాకు మద్దతుగా జనం వెల్లు వెత్తారు. బ్రిటిష్ పోలీసుల దమనకాండతో ప్రజలు చెల్లాచెదరైనారు. బిర్సాను విడిపించుకోవాలని వనవాసీయులు పోలీసు కమీషనర్‌పై విరుచుకపడ్డారు. అయినా ఫలితం కలుగలేదు. బిర్సాకు రెండేళ్ళ కఠిన కారాగార శిక్ష 50 రూపాయలు జరిమానా విధించారు. వనవాసీయులు అందరూ నిరాశా, నిస్పృహలతో మునిగి పోయారు. బిర్సా ముండా జైలునుండి

(తరువాయి భాగం 28వ పుటలో...)

# సంక్రాంతి సంబరాలు

- తేజస్విని

**పౌష్యలక్ష్మి వచ్చింది – సంక్రాంతి తెచ్చింది**

**అందరినీ కలిపింది – ఆనందం పంచింది**

తెలుగునాట జరుపుకునే పండుగలలో సంక్రాంతి పెద్దపండుగ ప్రతినెల సంక్రాంతి వస్తున్నా సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే సంక్రాంతికి ఒక విశిష్టత ఉంది. దక్షిణాయనం వెళ్లి ఉత్తరాయణ పుణ్యకాలం వస్తుంది. వానలు, ఈదురుగాలులు, అప్పుడప్పుడు ఎండలు, తేమ వంటి లక్షణాలు పోయి పొడిబారిన వాతావరణం, చల్లని గాలులు అప్పుడప్పుడు తీవ్రత కనిపించినా ఎక్కువ సమయం సూర్యుడుండే పగటి కాలం మానవులకెంతో ఆరోగ్య ప్రదంగా ఉంటుంది. సూర్యుడు ధనూరాశిలో ప్రవేశించినది మొదలు మకర రాశిలో ప్రవేశించే వరకున్న సమయాన్ని ధనుర్మాస మంటారు. ఆధ్యాత్మికంగా దీనికి యెంతో ప్రాముఖ్యముంది. ఈ నెలరోజుల పాటు తిరుప్పావైలోని పాశురములు చదువుతుంటారు. విష్ణ్వాలయములలో ఉష్ణకాలంలోనే విశేష పూజలు సల్పి తీర్థ ప్రసాదాలిస్తుంటారు. భక్తులు సామూహికంగా బయలుదేరి వీధులలో నగర సంకీర్తనలు సలుపుతూ భజనగీతాలు, నామ సంకీర్తనలు ఆలపిస్తుంటారు. హరిదాసులు చక్కగా అలంకరించుకొని చిడతలు చేత ధరించి హరికీర్తనలు పాడుకుంటూ దాతలు కలశంలో వేస్తున్న ధాన్యాన్ని స్వీకరించి “కృష్ణార్పణం“ అనుకుంటూ ఒక భక్తిమయమైన భావవాతావరణాన్ని సృష్టిస్తుంటారు.

సంక్రాంతి పండుగంటే ఇది పంటల పండుగ. సాధారణంగా భారతదేశంలో అన్ని ప్రాంతాలలోను ఈ సమయంలో ధాన్యపు బస్తాలు ఇళ్లకు వచ్చి ఇళ్లు కళకళలాడుతుంటాయి. జొన్న, వరి కంకులు తింటూ పిచ్చుకలు కిలకిలరావాలు ఆలపిస్తుంటాయి. సంక్రాంతి జానపదులకు చాలా ఇష్టమైన పండుగ ఒక వైపు భోగిమంటలు, భోగిపళ్లు, బొమ్మల కొలువులు, హరిదాసుల అడుగులు, బుడబుక్కల



వాళ్లు చెప్పే భవిష్యత్తులు, గంగిరెద్దులు, రంగవల్లులు, గొబ్బిళ్లు, దాన ధర్మాలు, సంక్రాంతి పొంగళ్లు, కోడిపుంజులాటలు, ఎడ్ల పందాలు.. ఇలా ఒక టేమిటి అనేక రకాల వైవిధ్యాలతో కన్నుల పండువుగా జరుపుకుంటారు ఈ పండుగను.

ఈ పండుగలో కనిపించే గంగిరెద్దు మేళం ఒకటి. రకరకాల బట్టలతో రంగులతో గంగిరెద్దును అలంకరించి కొన్ని విద్యలు నేర్పి ఆటలాడించి పొట్టపోసుకుంటుంటారు. డోలు, నాదస్వరపు మేళతాళాలతో గంగిరెద్దుల చేత తలూపిస్తూ కాలెత్తి మొక్కిస్తూ సీతారామ కళ్యాణాలు జరిపిస్తూ వీధుల్లో ఆడిస్తుంటే ఆ పల్లె పట్టుల శోభ అనూహ్యంగా ఉంటుంది. తెల్లవారు ఝామునే నల్లకోటు వేసుకొని తలపాగా చుట్టుకొని అందరూ ఇచ్చిన పాతబట్టలు భుజాన వేలాడేసుకొని బుడబుడక్క వాద్యాన్ని వాయించుకుంటూ కోడి కూసినప్పటి నుంచి ఎండెక్కే వరకు భవిష్యత్తును చెప్పుకుంటూ తిరిగే బుడబుడక్కలవాడు ప్రత్యేక ఆకర్షణీయంగా ఉంటాడు. అర్ధరాత్రి స్మశానంలో భవిష్యత్తు తెలుసుకొని ప్రొద్దునే చెప్తుంటాడు. అది నిజమౌతుందని జానపదుల విశ్వాసం.

అలాగే సంక్రాంతి పండుగ వస్తున్నదంటే ఆడ పిల్లలకు ఎక్కడలేని సంబరం. ఇళ్లూ వాకిళ్లూ అందచందాలతో



కళకళలాడేలా ఒయ్యారాల్ని ఒలకబోసేంటి వంపుసొంపులు గలిగిన చుక్కల ముగ్గులు పెట్టడంలో వరస్పరం పోటీలు పడుతుంటారు. ఆధునిక కాలంలో ఆ ముగ్గుల్ని రంగులతో కూడ తీర్చిదిద్దుతున్నారు. పిల్లలు మొదలు వృద్ధమాతలు వరకు ముగ్గుల్లో తమ ప్రతిభను చూపిస్తుంటారు. సంక్రాంతి నాడు రథం ముగ్గులు, వైకుంఠ వాకిలి ముగ్గులు ప్రత్యేకతను సంతరించుకుంటాయి. ఏడు గుర్రాల యోధుడు (సూర్యుడు) ఉత్తరాయణాభిముఖుడైనాడని యీ పుణ్యకాలంలో వైకుంఠ ద్వారాలు తెరుచుకుంటాయని తెలియ జెప్పడం దీని ప్రధానోద్దేశ్యము. ఈ ధనుర్మాసనంలోనే కన్నె పిల్లలు ఒకరితో ఒకరు పోటీవడి గొబ్బి దేవతను పూజించడం, వాకిళ్లలో అలంకరణ ఆహా! చూడ ముచ్చటగా ఉంటుంది. తెలంగాణా ప్రాంతంలో కనిపించే బొడ్డెమ్మ, బ్రతుకమ్మ పండుగలకు ప్రతి రూపమే గొబ్బిదేవత నారాధించడం. ఆవు పేడతో చేసిన గొబ్బిదేవతను పూలతో అలంకరించి వాటి చుట్టూ మండలాకారంగా తిరుగుతూ చప్పట్లు చరుస్తూ

**"సుబ్బీ గొబ్బెమ్మా సుఖ మూలియ్యావే**
**చేమంతి పువ్వంటీ చెల్లెల్నియ్యావే**
**మల్లెపువ్వంటీ మరదల్నియ్యావే**
**మొగలి పువ్వంటి మొగుణ్ణియ్యావే**
**కొబ్బరి పువ్వంటీ కొడుకునియ్యావే**
**బంతిపువ్వంటీ బావనియ్యావే** అంటూ ప్రార్థిస్తారు.

భోగి పండుగనాడు భోగిమంటలు వేస్తుంటారు. చిన్నపిల్లలకు బంతిపూరేకులు, రేగిపండ్లు, చిల్లర డబ్బులు కలిపి భోగి పళ్లుపోయడం, కొన్ని చోట్ల సంప్రదాయంగా వస్తున్న రీతిలో బొమ్మల కొలువు దీర్చి ఏవిధమైన తారతమ్యాలు లేకుండా ముత్తైదువలను పిలిచి పేరంటాలు జరుపు కోవడం... ఇవన్నీ ఇళ్లల్లో సందడే సందడి. సంబరమే సంబరం, ఆనందమే ఆనందం.

మూడవరోజైన కనుమ పండుగనాడు వ్యవసాయానికి ప్రాణాధారంగా ఉన్న పశువులనలంకరిస్తారు. ఆ రోజున పశువులచేత ఏ మాత్రము పని చేయించరు. ఆ రోజున అందరూ తల స్నానాలు చేస్తారు. కనుమ పండుగ నాడు కాకి గూడ మునుగుతుందని సామెత. అలాగే ఆ రోజున కాకిగూడ బయలు దేరదని కూడా సామెత. మరెక్కడికి ప్రయాణం కూడ పెట్టుకోరు కనుమనాడు.

సంక్రాంతి పండుగల్లో ఇళ్లకు వచ్చిన ధాన్యంలో కొంత దేవుని గుడికి, కొంత పూజారికి, పాఠాలు చెప్పే అయ్య వారింటికి, ఇళ్ల ముందుకు వచ్చిన భిక్షకులకు దానధర్మాలు చేస్తూ కుల భేదాలు లేకుండా ఒకరినొకరు ఆదుకునే



సామాజిక దృక్పథం కనిపిస్తుంది. నువ్వులు బెల్లం కలిసిన ఉండలు పంచుకుంటూ ఆరోగ్యాన్ని కూడా పెంచుకుంటూ ఉంటారు. ఇలాంటి వేడుకలను చూసి ఆనందించడానికే గొప్పవదాన్యుడైన బలిచక్రవర్తి భూలోకానికి వస్తాడని ప్రజల విశ్వాసం.

మకర సంక్రాంతి ప్రకృతిలో మార్పు తెస్తుంది. అలాగే ప్రజల మనసులలో సదాలోచనలను, జీవితంలో సదాచారాలను తెచ్చి సామాజిక సమరసతను నింపుతూ యీ దేశాన్ని పురోభివృద్ధివైపు పయనింప చేస్తుందని ఆశిద్దాం. ★

పద్యం-పరమార్థం

# ఇంటి తిండిని స్వాగతిద్దాం!!



✍ ఆచార్య కసిరెడ్డి వేంకటరెడ్డి

**తె**లుగు వారి పండగ; ఇంటి ఆడపడచుల పండుగ; అల్లుళ్ళకూ పండుగ అని చెప్పుకోవడం పరిపాటి. కోస్తాలో ఇలా సంక్రాంతి గురించి చెప్పుకొంటారు. తెలంగాణ కొంత మేరకు ఉన్నా, అల్లుళ్లను మాత్రం దీపావళికే పిలుచుకొంటారు. **వచ్చింది వచ్చింది పచ్చ సంక్రాంతి. తెచ్చింది తెచ్చింది లచ్చి సంక్రాంతి....** అని పాటలూ పాడుకొంటారు. గాలి పటాల ఎగురవేత, కోళ్ళ పందాలు, అక్కడక్కడ పొట్టేళ్ళ, దున్న పోతుల బండ్ల పందాలూ నడుస్తాయి.

ముఖ్యంగా ఉత్తరాయణ ప్రారంభమనీ, యమాలయం తలుపులు మూసివేశారనీ, సూర్యనారాయణుడు ఉత్తరాయణ పరాయణుడైన దివ్య ముహూర్తం ప్రారంభమైందనీ పురోహితులు చెబుతారు.

ఆండాళ్-చూడికొడుత్త - గోదాదేవిగా పిలవబడే మహా భక్తురాలు, శ్రీవిల్లి పుత్తూరులో దేవాలయంలోని స్వామికి రోజొక పాశురం (పద్యం-పాట) సమర్పించి ధనుర్మాస మంతా భక్తితో సేవించి శ్రీరంగనాథునిలో లీనమైన రోజు గోదారంగనాథస్వాముల కల్యాణం నిర్వహించే సంప్రదాయం లోకమంతటా ఉన్నది.

గంగిరెద్దు అనే కావ్యంలో డా॥పల్లా దుర్గయ్య గారు సంక్రాంతి ఉత్సవ విశేషాలను పరమాద్భుతంగా వర్ణించారు. కర్షక కవి-తెలుగు కవి తుమ్మల సీతారామమూర్తి చౌదరి గారు సంక్రాంతి పై వ్రాసిన పద్యాలు బెల్లం నువ్వుల లడ్డూల్లా కమ్మగా - తియ్యగా ఉంటాయి. ఒక పద్యం చూద్దాం!

సీ॥ **"లేగటి పాలలో గ్రాగి మాగిన ఈయ**
**తీయ కప్పుర భోగి పాయసంబు**
**చవులూరు కరివేప చివురాకుతో గమ**
**గమలాడు పైర వంకాయ కూర**
**తరుణ కుస్తుంబరీదళ మైత్రి మై నాల్క**
**త్రుప్పుదుల్చెడి నక్కదోస బజ్జి**
**క్రొత్త బెల్లపు తోడికోడలై మఱిగిన**
**ముదురు గుమ్మడి పండు ముదురు పులుసు"**

సీ॥ **"జిడ్డుదేరిన వెన్నల గడ్డ పెరుగు**
**గరగరిక జాటు ముంగారు చెరకు రసము**
**సంతరించితి విందు భోజనము సేయ**
**రండు రండని పిలిచే సంక్రమణ లక్ష్మి"**

కప్పుర భాగాలు (కర్పూర భాగాలు) అనే వాసన బియ్యంలో లేతదూడ ఉన్న ఆవుపాలు పోసి, వేడి చేసి (కాగవెట్టి) వండిన పాయసాన్నం ఉంది. నోరూరింపజేసే లేత కరివేపాకు వేసి చేసిన పైర వంకాయ కూర ఉంది. అటు లేత ఇటు ముదురూ కాక ఉన్న మాంచి సువాసన ఉన్న కొత్తిమీర వేసి నాలుక తుప్పు విదిలించే నక్కదోసకాయతో చేసిన బజ్జి ఉంది. కొత్త బెల్లం వేసి మరిగించిన ముదురు గుమ్మడి పండుతో బాగా మాగవెట్టిన పులుసూ ఉంది.

ఈ ఆహారానికి తోడుగా జిడ్డు జిడ్డుగా ఉన్న వెన్నతో కలిసి ఉన్న గడ్డ పెరుగుంది. అంతేకాదు భోజనానంతరం పొంగులు వారుతున్న మొదటి కారులో వేసిన చెరకు తోట నుండి తెచ్చిన చెరకుగడల నుండి తీసి పెట్టిన చెరకు రసమూ ఉంది. ఇటువంటి విందుభోజనం చేయడానికి ఇవన్నీ సమకూర్చి పెట్టినానని సంక్రాంతి లక్ష్మి మనందరినీ రండీ!రండీ అని ఆహ్వానిస్తున్నది.

ఆహా! ఎంత సౌభాగ్యమండీ! పిజ్జాలూ-బర్గర్లూ తిని కడుపు ఖరాబు చేసుకొన్నవాళ్ళంతా ఎగబడిరండీ! రండీ! మన తెలుగింటి భోజనం చేద్దాం! అల్లుండ్రేకాదు అందరూ రండి!

నిజమేనా! ఆవుపాలన్నా దొరుకుతున్నాయా! గుత్తి వంకాయ, పండుగనాడన్నా చేసుకొంటున్నామా! నాలుక

తుప్పుదులిపే బజ్జీ అన్నం పక్కన ఉంటుందా! వీటికి తోడు ముదురుగా కాగిన పులుసు చేసే ఏర్పాట్లున్నాయా! మామూలు పాలే అమ్ముకొని సారా పాకెట్లు కొనుక్కొంటున్న వారము కనీసం మజ్జిగ అన్నా ఇంట్లో పోసుకొంటున్నామా ! కనీసం సుబ్బరంగా బజార్లో లభిస్తున్న చెరకు రసమన్నా ఓ జంబు(గ్లాసెడు) తాగుతున్నామా!

హతవిధీ! అన్నపూర్ణ ఆంధ్రదేశమా! తెలుగువెలుగుల తెలంగాణమా! పోనీ! ఆంధ్ర! తెలుగుతల్లీ! ఇద్దరూ చూస్తున్నారా! అన్నీ ఉన్నాయిగాని, అల్లుని నోట్లో శని ఉన్నట్లున్నది. ఇక తుమ్మల వారైతే **"పంటకళ్ళాలు మును బరాబరులు సేయ / గూడు గట్టిన తెలిమబ్బు గొడుగునీడ / కదలి వచ్చెను భాగ్యాల కడలివోలె / మకర సంక్రాంతి లక్ష్మి హేమంత వీథి"** అని తమ **పరిగ పంట** కావ్యంలో కమ్మకమ్మగా వ్రాసికొన్నారు. నాకు దేవుడంటే నా మాతృదేశమే అన్న జాతీయకవి ఆయన.

ప్రతి పండుగ మనకు సమైక్య జీవన సౌందర్యాన్ని తెలిపేదే! మన సౌభాగ్యాన్ని వివరించేదే! కులాలకు–వర్గాలకు–ప్రాంతాలకు–ఆచారాలకు అతీతంగా సంఘటిత శక్తిని నిర్మింపజేసేదే. పై పద్యంలో మన కళ్ళముందు మన దేశ భోజనం (మన ఇంటి పంట తిండి) కనిపించవచ్చు. పాడి పంటలకు నెలవైన పవిత్రదేశంగా మన కళ్ళముందు సాక్షాత్కరించవచ్చు. అన్నం, వంకాయ, దోసకాయ బజ్జి, గుమ్మడి పులుసు, గడ్డ పెరుగు, చెరకు రసము అన్నీ శక్తినిచ్చే ఔషధాలుగా దేశీయ భావన పెంచవచ్చు. ఆ ఏముందీ! అదంతా గతం అని చప్పరించకుండా ఇవి నా బలానికి మూలం అని నిలుద్దాం! ఇంటి తిండిని స్వాగతిద్దాం!! ★



కంది:– శ్రీసరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో సప్తశక్తి సంగం

## శ్రీ సరస్వతీ శిశుమందిర్, తెనాలి వర్గ నివేదిక

తెనాలి పాఠశాలలో ప్రిపరేటరీ , మిడిల్ మరియు సెకండరీ లెవెల్ బోధించు ఆచార్యులకు ఒకరోజు ప్రశిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయవాడ సమితి కార్యదర్శి శ్రీ కొసనం జగదీష్ గారు చేసిన జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమం ప్రారంభమైంది. ప్రాంత శైక్షణిక ప్రముఖ్ శ్రీ కృష్ణ మోహన్ గారు ఆచార్యులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సమితి శైక్షణిక ప్రముఖ్ శ్రీమతి కళ్యాణి గారు మరియు గోదావరి, విజయనగరం విభాగ్ ల శైక్షణిక ప్రముఖ్ రమణ గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు సంభాగ్ లోని గుంటూరు జిల్లా, పల్నాడు జిల్లా , ప్రకాశం జిల్లా, నెల్లూరు జిల్లా లోని శిశుమందిర్ ఆచార్యులు ప్రశిక్షణ కార్యక్రమంలో 68 మంది పాల్గొన్నారు .



ఈ కార్యక్రమంలో విజయవాడ సమితి పాలకమండలి సభ్యురాలు శ్రీమతి చింతమనేని రజిని కుమారి, తెనాలి పాఠశాల సమితి ఉపాధ్యక్షులు శ్రీ పొత్తూరి నాగేంద్రం, శ్రీమతి కోడూరు రమాదేవి, గుంటూరు జిల్లా సహకార్యదర్శి D. నరసింహారావు, పాఠశాల కార్యదర్శి శ్రీ Y. హనుమంతరావు, పాఠశాల ప్రబంధకారిణి సభ్యులు శ్రీ కోడూరు మల్లికార్జున రావు, శ్రీ కోడూరు గణపతి రావు , గద్దం శ్రీధర్, అమృతలూరు శ్రీధర్, బాపట్ల జిల్లా భౌతిక్ ప్రముఖ్ నరేంద్ర, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ అనంతం శ్రీనివాస్, శ్రీ రావి మల్లికార్జునరావు పాల్గొన్నారు.

★

# సప్తశక్తులు



విద్యాభారతి
ప్రచురణ

- అనువాదం-పతకమూరి శ్రీనివాసరావు

**భా**రతీయ స్త్రీ కేవలం ఒక వ్యక్తి కాదు, సంపూర్ణ చైతన్యం, కుటుంబానికి మూలాధారం, సమాజానికి ప్రేరణ, జాతికి ఆత్మ. స్త్రీ సంపూర్ణ మానవత్వము మరియు ప్రకృతి పట్ల బాధ్యత వహిస్తూ శతాబ్దాల నుండి ప్రతిష్ఠించబడినది. భారతీయ సంస్కృతిలో స్త్రీని శక్తి, కరుణ, మమత, సమర్పణ, త్యాగం యొక్క స్వరూపంగా భావించబడింది. ఆమె గృహము, కుటుంబం యొక్క గౌరవాన్ని కాపాడే రక్షకురాలు, సమాజ నిర్మాణానికి మార్గదర్శకురాలు. అలాగే తల్లి, భార్య, సోదరి, కూతురు రూపంలో విభిన్న బాధ్యతలలో క్రమంగా ప్రేరణా స్వరూపం, విశ్వాసపాత్రత, అశాకిరణం గా మారి ఈ జీవితము లోని ప్రతి దశలో తన కర్తవ్యాన్ని అద్భుతంగా సమన్వయ పరుస్తుంది.

భారతీయ మహిళలో అనేక గుణాలు అంతర్నిహితమై వర్ధిల్లుతున్నాయి. అవి బయట కనిపించే వాటికంటే ఉన్నతంగా ఉంటూ ఆమెను గొప్ప వ్యక్తిగా తీర్చి దిద్దుతున్నాయి. ఆమె యొక్క సహన శక్తి, ధైర్యము, కరుణ, నిస్వార్థ సేవా భావన మరియు సహజమైన తెలివితేటలు మొదలైనవి ఆపద సమయంలో ప్రకటించబడతాయి. అవి కుటుంబము, సమాజము మరియు జాతి నిర్మాణంలో మాత్రమే కాదు సంపూర్ణ ప్రపంచానికి మానవత్వం యొక్క దిశను ఇస్తాయి.

ప్రాచీన భారతదేశంలో గార్గీ, మైత్రేయి, అనసూయ వంటి అనేక మహిళలు జ్ఞానము, తపస్సు, నీతి మరియు విద్యకు ప్రతీకలుగా ఉన్నారు. ఆధునిక కాలంలో స్త్రీలు విద్య, పరిపాలన, పరిశ్రమలు, వ్యవసాయము, రక్షణ, క్రీడలు మొదలైన అన్ని రంగాలలో తమ యొక్క శక్తిని ప్రతిష్ఠింపజేశారు.

ఉమ్మడి కుటుంబము, సామూహిక జీవన పద్ధతి, ఆహార-విహారాలలో ప్రకృతికి అనుగుణంగా, ఆచార వ్యవహారాలు మరియు పండుగలు, పర్యావరణం పట్ల వ్యవహారము, ఆచరణ మొదలైనటువంటి ఎన్నో విషయాలు ఉన్నాయి, ఇవన్నీ ప్రపంచ శాంతికి సహకరించే విషయాలు. అందరికి ఆధారము భారతీయ మహిళ. ఇటువంటి పనిని కేవలం తన బాధ్యత గానే కాకుండా తన ధర్మం అని అర్థం చేసుకుంటుంది.

దేశం మొత్తంలో సప్తశక్తి సంగం కార్యక్రమాల యోజనను అమలు చేయుట కొరకు లక్షలాదిగా మహిళలు పాల్గొనడం వేలాది మహిళలు వక్తలుగా మరియు కోట్లాది కుటుంబాల కొరకు సోదరి డాక్టర్ మధు శ్రీ సావుజీ మరియు శ్రీ రేఖా చుడాసమా ద్వారా రచించబడిన ఈ పుస్తకము ప్రేరణా దాయకం. ప్రతి పాఠశాల కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఇది ఉపయోగపడుతుంది.

## ఉద్దేశం

1. కుటుంబ వ్యవస్థ మరియు పర్యావరణం పట్ల మహిళలలో భారతీయ దృష్టిని వికసింప చేయడం.
2. సమాజంలో మరియు విశేషంగా విద్యా భారతి, శ్రీ సరస్వతీ విద్యాపీఠం సంస్థలలో మహిళల క్రియాశీలత పెంచడం.
3. ప్రాంతం వారీగా మహిళా వక్తలు మరియు విషయ ప్రతిపాదన చేయగలిగే బృందాన్ని నిర్మాణం చేయడం.
4. బాలల సమగ్ర వికాసంలో తల్లుల పాత్రను స్పష్టం చేయడం.
5. జాతి, సమాజ పరివర్తన దృష్టిలో మహత్వపూర్ణమైన పర్యావరణము, పౌర విధులు, కుటుంబ ప్రబోధన, స్వబోధ మరియు సామాజిక సమరసత దిశలో మహిళలలో కర్తవ్యభావాన్ని జాగృతం చేయడం.
6. మహిళలలో ఆత్మాభిమానాన్ని పెంచడం.

7. మహిళల క్రియాశీలత పెంచడం మరియు నిర్ణయ ప్రక్రియలో భాగస్వామ్యం చేయడం.
8. మహిళలను కుటుంబము, సమాజము మరియు దేశ కల్యాణ కార్యాలలో పనిచేయటం కొరకు ప్రేరణ ఇవ్వడం.
9. ప్రస్తుత సమయంలో భ్రమింపజేసేటువంటి స్థితిలో దిశను ఇవ్వడం.

**శ్రీమద్ భగవద్గీతలో వర్ణించిన స్త్రీ యొక్క సప్తశక్తులు**

శ్రీమద్ భగవద్గీతలో పదవ అధ్యాయంలో 34వ శ్లోకంలో స్త్రీ యొక్క సప్త గుణాల గురించి వర్ణించబడింది.

**కీర్తిః శ్రీ వాక్చ నారీణామ్ స్మృతిర్మేధా ధృతిః క్షమా॥**

**కీర్తి :** కృతి యొక్క పరిణామము కీర్తి. కుటుంబం యొక్క యశస్సు కీర్తి కొరకు స్త్రీ మాత్రమే సంతానము ముందు తన ఆదర్శాన్ని ఆచరించి సంస్కారవంతం చేయగలుగుతుంది. దాని ద్వారా కుటుంబం యొక్క యశస్సు కీర్తి వృద్ధి అవుతాయి. కీర్తి ఎటువంటి గుణం అంటే ఇతరులు ఆమె వ్యక్తిత్వాన్ని అనుసరించ టానికి అవసరమైన ప్రేరణ ఇస్తుంది. తల్లి తన పిల్లల మీద ఎటువంటి ప్రభావాన్ని చూపిస్తుంది అంటే చిన్న వయసులో వాళ్లు ఆమెను అనుసరిస్తారు. వికసించిన సమాజం కొరకు స్త్రీకి ఈ గుణములు అవసరం. కళంక రహితమైనటువంటి సమృద్ధ కుటుంబం యొక్క కీర్తి జీవిత పర్యంతము మరియు జీవితం అనంతరము కూడా వర్ధిల్లుతూ ఉంటుంది.

**శ్రీ :** శ్రీ అంటే లక్ష్మి, ధనము, సంపత్తి అన్నము. ఇవి కేవలం సరైన మార్గాల ద్వారానే ఇంట్లోకి రావాలి.

అప్పుడు మాత్రమే సంతానంలో సద్గుణాల వికాసం జరుగుతుంది. ఈ గుణము స్త్రీ లో ఉండటం చాలా అవసరం. ఆమె పురుషుడిని ఎప్పుడూ చెడు మార్గంలో వెళ్లి ధనాన్ని సంపాదించేటువంటి ప్రేరణ ఇవ్వదు. దాని ద్వారా సమాజంలో అవినీతి తగ్గుతుంది. ధనము, ధాన్యము, వృక్షాలు, వనస్పతులు, గోవులు, జలము మొదలైనటువంటి వాటిని సంపదగా భావిస్తారు. వాటి సంరక్షణ, సంవర్ధన చేయడము నారి యొక్క విశేష గుణం.

**వాక్కు (వాణి) :** కుటుంబాన్ని కలిపి ఉంచడం, కుటుంబంలో సంవాదం చేయడం, మాట ద్వారా ఏకాభిప్రాయం, అనుకూలత, స్నేహం చేసేటువంటి కళ. ఈ గుణాలు స్త్రీలో విశేషంగా ఉంటాయి.

సావిత్రి వాక్చాతుర్యం కారణంగానే తన భర్తను ప్రాణాలతో తిరిగి తీసుకురాగలిగింది. కుటుంబంలో సమాజ సంబంధాలలో మధురత కలిగి ఉండాలి. ఎదుటివారిని గెలవడం కొరకు తర్కము మరియు వాదన చేయకుండా వాక్కు ద్వారా ఆంతరికమైనటువంటి గుణాన్ని ప్రకటింప చేసినట్లయితే మొత్తం కుటుంబాన్ని స్త్రీ మాత్రమే ధర్మపథంలో నడిపించగలుగుతుంది.

ఈ దేశ గౌరవాన్ని పెంచే చారిత్రక కథలు చెప్పి సద్గుణాలు, సదాచారం ప్రేరణ కలిగించేటువంటి నీతి కథలు వినిపించి భజన, కీర్తన, గ్రంథ పఠనము చేసి తర్వాత తరాలకు ఈ గుణాలను అందిస్తుంది.

**స్మృతి :** సూక్ష్మమైన విషయాన్ని కూడా గుర్తుంచుకొని ఉపయోగించే క్షమతను స్మృతి అంటారు. ఈ గుణాన్ని ఉపయోగించి స్త్రీ చిన్న చిన్న మాటల మీద దృష్టి పెట్టి కుటుంబాన్ని పూర్ణత వైపు తీసుకువెళ్తుంది. మన సాంస్కృతిక జ్ఞానాన్ని తమ సంతానం వరకు తీసుకుని వెళ్లే క్షమత స్త్రీ లో ఉంటుంది. మన తల్లులు పాటలు, జానపద గేయాలు, పూజా పద్ధతి, మంత్రోచ్చారణ మొదలైన వాటిని కంఠస్థం చేసి సంస్కృతిని రక్షించి, పోషించింది.

సోదరి నివేదిత భారత దేశంలో ప్రయాణిస్తున్న సమయంలో చేసిన ఒక అధ్యయనం ప్రకారం గా భారతీయ స్త్రీ అనేక సంస్కారాలతో పాటు రామాయణం, మహా భారతము, గీత మొదలైన వాటి జ్ఞానాన్ని కలిగి ఉంటుందన్నారు.

ఈ ప్రపంచంలో సమస్త ప్రాణులతో పాటు స్వయంగా నేను కూడా భగవంతుని శక్తి యొక్క అంశనే. దీన్ని గుర్తుపెట్టుకోవడము, పరమేశ్వరుని చూడాలి అనే దానిని గుర్తుపెట్టుకోవడమనేది స్మృతి గుణం ద్వారా సంభవ మవుతుంది. దీని కారణంగానే స్త్రీ ఆధ్యాత్మికత మరియు

ధార్మిక పనులలో ఎక్కువ క్రియాశీలంగా ముందుంటుంది.

**మేధా :** మేధా అంటే ధారణాశక్తి, అవగాహన, తర్కశక్తి , సంశ్లేషణ మరియు విశ్లేషణ బౌద్ధిక క్షమత స్త్రీ లోపల కణకణములలో నిండి ఉంది. పరిస్థితిని అర్థం చేసుకొని దాని పరిణామాలను అంచనా వేసి కుటుంబము మరియు సంతానం యొక్క పాలనా, పోషణ చేస్తుంది. కుటుంబంలో ప్రతి సభ్యుని సమగ్ర వికాసం కొరకు సముచిత వాతావరణాన్ని స్త్రీ మాత్రమే తయారు చేస్తుంది.

ఈ గుణాన్ని ఉపయోగించి జాతీయ కార్యంలో తన భాగస్వామ్యాన్ని పెంచుతుంది. ఆమె సమాజంలోని చెడుని దూరం చేసి మానవ కల్యాణ కార్యాన్ని వృద్ధి చేయడం లో సహకారం చేస్తుంది.

**ధృతి :** ధృతి అంటే ధైర్యం, సహనశీలత. ఈ గుణము దీర్ఘకాలిక సంబంధాలను స్థాపించడం కొరకు సుధృఢం చేయడం కొరకు, స్థిరము మరియు వికసిత సమాజ నిర్మాణం కొరకు పని చేయడానికి అవసరం. తల్లి రూపంలో ఈ గుణము స్త్రీ లోపల ఉంటుంది. ఏదైనా మంచి పని చేయడానికి దృఢత్వం అవసరం అవుతుంది. అసహనం హితం కాకపోవచ్చు. వివేకము జ్ఞాన యుక్త సాహసము యోగ్య సమయంలో ప్రకటించడము మంచిది అవుతుంది. ఈ గుణం స్త్రీ లోపల సహజంగా ఉంటుంది. 9 నెలలు శిశువుని భరించి, పోషించడం ధైర్యానికి ఉత్తమ ఉదాహరణ.

క్షమ : అర్థము తనలో వత్తిడిని ఉత్పన్నం కాకుండా చూసుకోవడం. అంతఃకరణంలో ఏ ప్రామాణిక భావన ఉత్పన్నం మవుతుందో అదే క్షమాగుణం. మాతృత్వం యొక్క సంవర్ధన క్షమా అనే సద్గుణం ద్వారా అవుతుంది. ఈ గుణం కుటుంబము, సమాజం, రాష్ట్రము మరియు సృష్టి ఒకే దగ్గర కలిపి ఉంచడానికి అవసరమవుతుంది. ఎవరినైనా ఉదార పూర్వకంగా క్షమించడము ఆధ్యాత్మిక గుణము. ఈ గుణము స్త్రీ లోపల జన్మజాతంగా ఉంటుంది. ఇష్టం లేని సందర్భాలను మర్చిపోయి స్త్రీ కుటుంబము మరియు సమాజ నిర్మాణంలో అగ్రగామిగా ఉంటుంది. కుటుంబ సభ్యుల ద్వారా కష్టం పొందినప్పటికీ వారిని క్షమించి, వారి ఉన్నతి కొరకు పని చేయడమే స్త్రీ యొక్క విశేషత.

స్త్రీ తన ఈ ఏడు గుణాలు వికసింప చేసుకుని సప్తశక్తీ రూపంలో మాతృత్వం యొక్క సింహాసనం మీద అధిరోహించి సమస్త మానవజాతి కళ్యాణము చేయడంలో సమర్థవంతురాలవుతుంది. సంపూర్ణ ప్రపంచానికి దిశా నిర్దేశం చేయగలుగుతుంది.

ఆత్మ నియంత్రణ అందరికీ అవసరం, కానీ స్త్రీల కొరకు అధికంగా అవసరమవుతుంది. ఎందుకంటే శక్తి ఎంత అధికంగా ఉంటుందో దాన్ని సరియైన మార్గంలో ఉంచడము అంతకంటే మహత్వ పూర్ణమవుతుంది. పరమాణు శక్తి అధిక శక్తి కలిగి ఉంటుంది. దాని కొరకు దాన్ని రక్షించడానికి అనేక రక్షణ ఉపాయాలు చేయడం అవసరం అవుతుంది. ఉదాహరణకు కఠిన శక్తి, సౌమ్య శక్తి సకల శక్తి మరియు సూక్ష్మశక్తి. స్త్రీ సౌమ్య శక్తి మరియు సూక్ష్మ శక్తి యొక్క బండారం మరియు దీని యొక్క ప్రగటీకరణ ఆక్రామక శక్తి యొక్క ప్రకటీకరణతో వేరుగా ఉంటుంది. స్త్రీ యొక్క శక్తి సూక్ష్మము మరియు సౌమ్య శక్తి దీనిద్వారా ఆయా సంఘటనలను తన ఇష్టం ఉన్న రీతిలో తిప్పగలుగుతుంది. ఆమె ఈ కార్యం సరియైన సమయం కొరకు ప్రతీక్ష చేస్తూ ధైర్య పూర్వకంగా, సునిశితంగా, కుశలతా పూర్వకంగా చేయాలి. ఆమె యొక్క శక్తి ప్రేమ, సమర్పణ, ధైర్యము, త్యాగము భాగస్వామ్యం ద్వారా ప్రకటితమవుతుంది.

– స్వామి వివేకానంద




జమ్మికుంట:– శ్రీవిద్యారణ్య ఆవాస విద్యాలయం, జమ్మికుంట ఉన్నత పాఠశాలలో సప్తశక్తి సంగం ★

# పాఠశాల లోనే భావి భారత నిర్మాణం

**స్విస్:–**పాఠశాల లోనే రేపటి పౌరుల నిర్మాణం జరుగుతుందని సీబీఐ మాజీ జాయింట్ డైరక్టర్ లక్ష్మీ నారాయణ అభిప్రాయ పడ్డారు. సరైన పాఠశాల, సరైన గురువుల మార్గదర్శనం పిల్లలకు చాలా అవసరం అని ఆయన అన్నారు: హైదరాబాద్ బండ్లగూడ జాగీర్ లోని శ్రీ విద్యారణ్య ఇంటర్ నేషనల్ స్కూల్ ప్రాంగణంలో




సంకల్పమ్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. చిట్టి పొట్టి చిన్నారుల ద్వారా అనేక ఘట్టాలను అక్కడ ఆవిష్కరించారు. పిల్లల్లో క్రీడా స్ఫూర్తిని నింపేదుకు వీలుగా వినూత్న అంశాలను ప్రదర్శించారు. నేటి సమాజంలో వివేకానందుడు సదా ఆదర్శనీయం అని జేడీ లక్ష్మీనారాయణ విశ్లేషించారు. స్వయంగా పుస్తకాలు చదివి వివేకానందుని తల్లి.. అందులోని సారాంశాన్ని కుమారుడికి బోధించేవారని గుర్తు చేశారు. అదే మాదిరిగా తల్లిదండ్రులు కూడా సరైన మార్గంలో నడుస్తూ.. పిల్లలను పెంచటం అలవాటు చేసుకోవాలని సూచించారు. విలువలు గల విద్యను అందిస్తున్న స్విస్ వంటి సంస్థలలో చదువుకోవటం ఒక మంచి అనుభూతి అని జేడీ లక్ష్మీనారాయణ గారు ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన విద్యా భారతి అఖిల భారతీయ ప్రచార ప్రభారీ లింగం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తగిన జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. ఆధునిక కాలంలో పిల్లలను సుకుమారంగా పెంచేందుకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆయన విశ్లేషించారు. అటువంటప్పుడు ఒడిదుడుకులు ఎదురైనప్పుడు భవిష్యత్ లో ఇబ్బంది పడతారు అని సోదాహరణంగా వివరించారు. దేశం కోసం, ధర్మం కోసం రేపటి పౌరులు ఆలోచించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యా భారతి తెలంగాణ సంఘటన కార్యదర్శి పతక మూరి శ్రీనివాస రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పసర్తి మల్లయ్య, రాష్ట్ర సహ కార్యదర్శి విశ్వేశ్వర రావు, ప్రిన్సిపాల్ క్రిష్ణ మోహన్, హితైషులు వెంకట స్వామి, రాజి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ★

## ప్రతిభకు బహుమతి... సంస్కారానికి ప్రశంసలు



**నారాయణపేట :–** సైన్స్ ఎగ్జిబిషన్లో క్రమశిక్షణకు అద్దం పట్టే ఒక సంఘటన చోటుచేసుకుని సోషల్ మీడియాలో వైరల్గా మారింది. శ్రీ సరస్వతి శిశు మందిర్లో చదువుతున్న సాహిస్నూత్ Solar Based Green Energy Model 5 గెలుచుకోని ప్రశంసాపత్రం అందుకునే సమయంలో జిల్లా కలెక్టర్ గారి పాదాలకు వందనం చేయడం అక్కడున్న అతిథులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను ఆకట్టుకుంది. విద్యార్థిలోని వినయం, సంస్కారం, క్రమశిక్షణకు ఇది నిదర్శనమని పలువురు ప్రశంసించారు. ★



అమరాపురం–గీతా జయంతి

విజ్ఞానం

# మానవ శరీర యంత్రం



✍ ఉపద్రష్ట లక్ష్మణసూరి

**ఈ**శ్వరః సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి ।
భ్రామయన్ సర్వభూతాని యంత్రారూఢాని మాయయా ॥61

అర్థం:

ఈశ్వరః సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి:
భగవంతుడు (ఈశ్వరుడు) అన్ని ప్రాణుల హృదయ స్థానంలో నివసిస్తాడు, ఓ అర్జునా!.

భ్రామయన్ సర్వభూతాని యంత్రారూఢాని మాయయా:
తన మాయా శక్తితో, యంత్రంపై అమర్చబడినట్లుగా జీవులందరినీ (వారి కర్మల ప్రకారం) తిప్పుతున్నాడు/ నడిపిస్తున్నాడు.

అటువంటి మానవ శరీర యంత్రంలో ఎన్నో అవయవాలు సమన్వయంతో పని చేస్తూ మనకు ఆరోగ్యాన్ని ఆనందాన్ని ఇస్తున్నాయి.

**"మన శరీర యంత్రం – ఆరోగ్యాన్ని కొలిచే సైన్స్ పరీక్షలు".**

మన శరీరం అనేది అద్భుతమైన ప్రయోగశాల. ప్రతి అవయవం ఒక ప్రత్యేక యంత్రం.

దాని పనితీరు తెలుసుకోవడానికి వైజ్ఞానికంగా నిర్దిష్ట పరీక్షలు ఉంటాయి.

వీటిని అర్థం చేసుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా సులువు.

గుండె (Heart)

ECG (Electrocardiogram): హృదయ స్పందన రీతిని చెక్ చేస్తుంది.

Blood Pressure: సాధారణంగా 120/80 mmHg.

కొలెస్ట్రాల్ : మొత్తం 200 mg/dL,

LDL(చెడుకొవ్వు) 100 mg/dL, HDL (maMci kovvu) > 40 mg/dL.

Troponin Test గుండెకు హాని ఉన్నప్పుడు పెరుగుతుంది.

ఊపిరితిత్తులు (Lungs)

Spirometry Test: ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని కొలుస్తుంది.

FEV1 విలువ 80% పైగా ఉంటే సాధారణం.

Oxygen Saturation ($SpO_2$): 95% -100% మధ్య ఉండాలి.

Chest X-Ray: ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్ లేదా బ్లాకేజీ ఉంటే తెలియజేస్తుంది.

మెదడు (Brain)

EEG (Electroencephalogram): మెదడు తరంగాలను చూపిస్తుంది.

MRI/CT Scan: నిర్మాణాత్మక మార్పులను చెక్ చేస్తుంది.

Memory & Cognitive Tests: మతిమరుపు లేదా నాడీ సమస్యల కోసం.

కాలేయం (Liver)

LFT (Liver Function Test):

SGPT (ALT): < 40 U/L

SGOT (AST): < 40 U/L

Bilirubin: 0.2 – 1.2 mg/dL

Ultrasound కొవ్వు కాలేయం లేదా వాపు కోసం.

మూత్రపిండాలు (Kidneys)

Serum Creatinine: 0.6 - 1.3 mg/dL

Blood Urea: 7 - 20 mg/dL

Urine Test: ప్రోటీన్ లేదా షుగర్ లాంటి అసాధారణతల కోసం.

జీర్ణవ్యవస్థ (Digestive System)

Endoscopy/Colonoscopy పేగు లేదా కడుపు

సమస్యల కోసం.
Amylase & Lipase Tests: పాంక్రియాస్ ఆరోగ్యం తెలుసుకోవడానికి.
H. pylori Test: గ్యాస్ట్రిక్ ఇన్ఫెక్షన్ కోసం.
రక్తవ్యవస్థ (Blood System)
CBC (Complete Blood Count):
Hemoglobin: 13-17 g/dL(పురుషులు), 12–15 (స్త్రీలు)
WBC: 4,000-11,000 /µL
Platelets: 1.5 -4 లక్షలు
ESR వాపు లేదా ఇన్ఫెక్షన్ సూచిక.
ఎముకలు మరియు కండరాలు (Bones & Muscles)
Calcium Level: 8.5 - 10.5 mg/dL
Vitamin D: 30 - 100 ng/mL
Bone Density Test (DEXA): ఎముక బలాన్ని చెక్ చేస్తుంది.
ఎండోక్రైన్ వ్యవస్థ (Hormones)
Thyroid (TSH): 0.4 - 4.5 µIU/mL
Insulin/Fasting Sugar: 70 - 100 mg/dL
రిప్రొడక్టివ్ వ్యవస్థ (Reproductive System)
Male: Semen Analysis, Testosterone Test (300-1000 ng/dL)
Female: FSH, LH, Estrogen, Ultrasound, Pap Smear.
సారాంశం:
"ప్రతి యంత్రానికి సర్వీస్ అవసరం–శరీరానికి పరీక్ష అవసరం."
పరీక్షలు ముందస్తు జాగ్రత్త, చికిత్స తర్వాత కాదు! ★

## పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనము



శ్రీ శారదాధామం లోని శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం ఆధ్వర్యంలో 21–12–2025 న 1500 మంది పూర్వ విద్యార్థులు మరియు 100 మంది పూర్వ ఆచార్యుల పాల్గొనడంతో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం (Alumni Meet) నిర్వహించబడింది.

ఈ సమావేశానికి పూర్వ విద్యార్థి పరిషత్ రాష్ట్ర సంయోజక్ శ్రీ బొడ్డు శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఆయన పూర్వ విద్యార్థులు సంస్థతో నిరంతరం అనుబంధంగా ఉండి, సమాజం మరియు సంస్థ అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేయాలని ప్రోత్సహించారు.

ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి అయిన శ్రీ రావుల గిరిధర్ జీ, ఐపీఎస్ మాట్లాడుతూ, శిశు మందిరంలో అందించే విలువల ఆధారిత విద్య విద్యార్థులను బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దుతుందని వివరించారు.

గౌరవనీయ హైకోర్టు న్యాయమూర్తి శ్రీమతి మాధవి దేవి గారు విలువలు, మానవత్వం ప్రాముఖ్యతను విశదీకరించారు.

విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి శ్రీ ఆయచితుల లక్ష్మణరావు పూర్వ విద్యార్థుల సాధనలను ప్రశంసిస్తూ, శిశు మందిర ఆదర్శాలను జీవితంలో పాటించాలని ప్రోత్సహించారు. పూర్వ విద్యార్థులు సామాజిక పరివర్తనకు దూతలని, తమ ప్రవర్తన ద్వారా శిశు మందిర విలువలను ప్రతిబింబిస్తూ పాఠశాల నిజమైన రాయబారు లుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా సరస్వతీ విద్యాపీఠం మాజీ అధ్యక్షులు మరియు జ్యేష్ఠ ప్రచారక్ అయిన శ్రీ కె.వి. సత్యనారాయణ గారిని ఆయన జీవితకాల సేవలు, అంకితభావానికి గాను ఘనంగా సత్కరించారు.

ఈ సమావేశం సంస్థ పట్ల నూతన ఉత్సాహం, ప్రేరణ మరియు అంకితభావంతో విజయవంతంగా ముగిసింది.


★

# శ్రీ సరస్వతీ శిశు మందిరాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు రావాలి : లింగం సుధాకర రెడ్డి పిలుపు

శ్రీ సరస్వతీ శిశు మందిర్ కందికల్ గేట్ పాఠశాల ఆధ్వర్యంలో డిసెంబర్ 14 న పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం జరిగింది. దాదాపు 800 మంది పూర్వ విద్యార్థులు, 100 మంది పూర్వాచార్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమ చిన్న తనంలో విద్యాబుద్ధులు నేర్పిన ఆచార్యులకు ధన్యవాదాలు ప్రకటించారు. గతంలో పనిచేసిన ప్రధానాచార్యులకు, ఆచార్యులకు పాఠశాల ఆధ్వర్యంలో సన్మానించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా శ్రీ విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్రం సంఘటనా కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి మార్గదర్శనం చేశారు. ఇక.. ప్రాంత సంఘటనా కార్యదర్శి పతకమూరి శ్రీనివాస రావు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే అతిథిగా జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ కూడా పాల్గొన్నారు. చివరలో ఆయనకు భారత దేశ చిత్రపటం ఇచ్చి, సన్మానించారు.






ఈ సందర్భంగా లింగం సుధాకర రెడ్డి మాట్లాడుతూ.. శిశు మందిర్ ప్రారంభ సమయం నుంచీ ఇప్పటి వరకు సంస్థ చేస్తున్న కృషిని, సేవలను, సమాజానికి శ్రీ సరస్వతీ శిశు మందిరాల ఆవశ్యకతను, విద్యాభ్యాస మోడల్ ను నొక్కి చెప్పారు. మన సంస్కృతిని కాపాడటంలో పూర్వ విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

దేశంలో ఎప్పుడైనా సాధు సంతుల ప్రభావం సమాజంపై పడాలే కానీ.. సమాజ ప్రభావం సాధు సంతులపై పడొద్దన్నారు. అంటే సమాజంలో ప్రస్తుతం చాలా వికృతులు వచ్చేశాయని, వాటి ప్రభావం మనపై అస్సలు పడొద్దని సూచించారు.

అలాగే పంచ పరివర్తన్ (పర్యావరణం, కుటుంబ ప్రబోధన్, సామాజిక సమరసత, స్వదేశీ, పౌరవిధులు) గురించి కూలంకషంగా వివరించారు. జల్, జంగల్, జమీన్ రక్షణే చాలా ప్రపంచ సమస్యలకు పరిష్కారమని అన్నారు.

ఇక.. అతిథిగా విచ్చేసిన జహీరాబాద్ పార్లమెంట్ మాజీ సభ్యులు బీబీ పాటిల్ మాట్లాడుతూ.. శ్రీ సరస్వతీ శిశు మందిరాలు సమాజానికి చక్కటి విద్యార్థులను అందిస్తోందని, దీని ద్వారా సమాజంలో పరివర్తన వస్తోందన్నారు. శిశు మందిరాలలో క్రమశిక్షణతో పాటు సంస్కారాలు, దేశభక్తిని కూడా ప్రబోధం చేస్తున్నారని, దీని ద్వారా విద్యార్థులు దేశభక్తులుగా బయటికి వస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు.

ఇక.. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయం కచ్చితంగా అందిస్తామని పూర్వ విద్యార్థులు వాగ్దానం చేశారు. ఈ మేరకు పాఠశాల అభివృద్ధికి సుమారు 10 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. బాలక్సి ఫార్మా స్యూటికల్ లిమిటెడ్ ఎండీ మహేశ్వరి పాఠశాల మొదటి అంతస్తు నిర్మాణం చేయిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు రవినారాయణ ధనక్, సమితి అధ్యక్షులు ప్రసన్న కుమార్, పాఠశాల కార్యదర్శి కొక్కొండ ఆశీష్, కోశాధికారి పరమేష్, పాఠశాల ప్రధానాచార్యులు మల్లేష్, ఆచార్య బృందం పాల్గొన్నారు. ★

# శిశుమందిరాలలో సప్తశక్తి సంగం కార్యక్రమాల చిత్రమాలిక



శంషాబాద్



శ్రీనివాసనగర్



సరూర్‌నగర్



అమరాపురం



ఆల్విన్‌కాలనీ



కొల్లాపూర్



బుధవార్‌పేట

# శిశుమందిరాలలో సప్తశక్తి సంగం కార్యక్రమాల చిత్రమాలిక



కల్వకుర్తి



మంచిర్యాల



కుషాయిగూడ






వికారాబాద్




శివరాంపల్లి



విజయనగరం



నేరడిగొండ



బాదేపల్లి

# శిశుమందిరాలలో సప్తశక్తి సంగం కార్యక్రమాల చిత్రమాలిక




పెద్దమంగళారం



కావేరమ్మపేట



నాదర్‌గుల్




పూలేనగర్-భైంసా




ఆసిఫాబాద్



నాగర్‌కర్నూల్




హుస్నాబాద్





తర్నికల్ - కల్వకుర్తి


# శిశుమందిర్ బాలలు గీసిన చిత్రాలు



సి. హెచ్. విశ్వాంజలి–5వ తరగతి–ఆదిలాబాద్(ఉ)




జి. హన్విక–3వ తరగతి–సదాశివపేట




యశ్వంత్ –8వ తరగతి–పాల్వంచ



యం. శ్రవణ్ తేజ –6వ తరగతి–రాంపూర్ ఆవాసం



మహేశ్వరి –5వ తరగతి – నేరడిగొండ



ఆర్యన్ శరణ్ –4వ తరగతి–సరూర్‌నగర్

జి.కె.

# లోక జ్ఞానము - 206



అయాచితుల లక్ష్మణరావు

## డిసెంబర్ 2025, "స్ఫూర్తి" ఆధారంగా

1. వందేభారత గీత రచయిత ఎవరు ?
2. రామరాజ భూషణుని మరొక పేరేమి ?
3. భూమికి గల చలనాలు ఏవి?

### ధర్మం - సంస్కృతి

4. కుమారస్వామి వాహనము ఏది?
5. శ్రీరాముని ధనుస్సు పేరేమి?
6. అర్జునునికి పాశుపతం ఎవరు ప్రదానం చేశారు?

### గణిత - వైజ్ఞానిక అంశములు

7. ఒక ఘనమునకు ఎన్ని తలములు ఉంటాయి?
8. లఘుకోణం ఎన్ని డిగ్రీలు ఉంటుంది?
9. పెన్సిలిన్ కనుగొన్నది ఎవరు?

### సామాజిక శాస్త్రాలు

10. భారత రాజ్యాంగం అమలులోనికి వచ్చిన సంవత్సరం ఏది?
11. భారతదేశ ప్రథమ పౌరుడుగా ఎవరిని పిలుస్తారు?
12. భారత రిజర్వ్‌బ్యాంక్ ఏ సం॥లో ఏర్పడింది?

### సమకాలీన అంశాలు

13. 2025 నోబెల్ శాంతి బహుమతి ఎవరికి వచ్చింది?
14. ప్రస్తుతం విద్యాభారతి మనదేశమంతా నిర్వహిస్తున్న మహిళా జాగరణ కార్యక్రమం పేరేమి?
15. ప్రస్తుతం ఏ గీతానికి 150 ఏళ్ళు పూర్తయి ఉత్సవాలు జరుగుతున్నాయి?

### లోక జ్ఞానము -205 సమాధానములు

1. భారతదేశం
2. 1939
3. రవీంద్రనాథ్‌ఠాగూర్
4. గణపతి
5. విష్ణువు
6. బాసర
7. ఆర్యభట్టు
8. శ్రీనివాస రామానుజం
9. తొడ ఎముక
10. భాక్రానంగల్
11. సర్దార్ పటేల్
12. తాబేలు
13. యన్.డి.ఎ. కూటమి
14. బి.ఆర్.గవాయ్
15. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్

### 137 జతపరచుము సమాధానాలు

| | | |
|---|---|---|
| 1 | ప. | భారత–చైనా యుద్ధం |
| 2 | క. | భారత్‌లో అత్యవసర పరిస్థితి |
| 3 | చ. | పాకిస్థాన్‌తో కార్గిల్ యుద్ధం |
| 4 | ట. | 370 ఆర్టికల్ రద్దు |
| 5 | త. | కోవిడ్ – 19 |

### 138- జతపరచుము

| | | | |
|---|---|---|---|
| 1. చైత్ర–వైశాఖములు | ( ) | క. | వర్ష ఋతువు |
| 2. మార్గశిర–పుష్య | ( ) | చ. | శిశిర ఋతువు |
| 3. శ్రావణ–భాద్రపదము | ( ) | ట. | శరత్ ఋతువు |
| 4. ఆశ్వయుజ–కార్తీకం | ( ) | త. | హేమంత ఋతువు |
| 5. మాఘం–ఫాల్గుణం | ( ) | ప. | వసంత ఋతువు |

విద్యార్థులు గానీ,
ఆచార్యులు గానీ మీ సమాధానాలను వ్రాసి స్ఫూర్తి విభాగానికి తపాల / కొరియర్ ద్వారా పంపగలరు.
(లేదా)
sphoortissvp@gmail.com కి మెయిల్ ద్వారా పంపగలరు.

# "అక్షరాభ్యాసం" ఎక్కడ?



- లింగం సుధాకర్ రెడ్డి

**మా**ఘ శుద్ధ పంచమి (**వసంత పంచమి**) రోజు ప్రతి సంవత్సరము పిల్లలకు అక్షరాభ్యాసం చేయించుతాము. మన రాష్ట్రంలో అన్ని శిశుమందిరాలలో ఒక పెద్ద పర్వదినంగా మొదటి నుండి జరుపుకునే ఆనవాయితీ ఉన్నది. కాని కొన్ని సం॥లుగా దాదాపు అన్ని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లోనూ జరుపుతున్నారు–ఇది మంచి శుభ పరిణామమే.

హైందవ ధర్మంలో గర్భస్థ శిశువు మొదలు మరణం వరకూ జరిపే సంస్కారాలను షోడశ సంస్కారాలు అంటారు. వీటిల్లో మనిషి ఉన్నతికి దోహదపడే **"అక్షర సంస్కారం"** లేదా **"విద్యాభ్యాస సంస్కారం"** ఎంతో విశిష్టమైనది. ఇది మనిషిని పాశవిక ప్రవృత్తి నుంచి మానవత్వానికి, అనాగరికత నుంచి నాగరికతకు, చీకటి నుంచి వెలుగులోకి, అజ్ఞానం నుంచి జ్ఞానానికి, మానవత్వం నుంచి దివ్యత్వానికి చేర్చగలదు. ఇంతటి విశిష్ట ప్రయోజనాలను సమకూర్చే ఈ సంస్కారం సద్గురు సేవ, వారి కటాక్ష వీక్షణంతోనే లభ్యమవుతుంది.



సద్గురువు గురించి తెలుసుకునేముందు శిష్యగణంలో ఉండే వర్గాల గురించీ తెలుసుకోవాలి. ప్రాథమికంగా శిష్యజాతిని కుశాగ్ర బుద్ధి సంపన్నులు, ముసలాగ్ర బుద్ధులు, మృత్పిండ బుద్ధులు అనే మూడు రకాలుగా వర్గీకరించారు.

1. దర్భ పోచ కొస(అగ్రం) చాలా వాడిగా ఉంటుంది. అందుకే సూక్ష్మగ్రహణ బుద్ధి కలవారిని **"కుశాగ్ర బుద్ధిమంతులు"** అంటారు. వీరు తమ బుద్ధిబలంతో గురూపదేశానికి మెరుగులు దిద్దుకోగలరు.
2. రోకటి పొన్నులా మందబుద్ధి గల **"ముసలాగ్ర బుద్ధిజులు"** గురువులు ఎంత బోధించినా గ్రహించ లేరు. బోధించిన దాన్ని విపరీత అర్థంలో తీసుకునే ప్రమాదమూ ఉంది. చుట్టిముద్దకు నీరు తగలగానే మెత్తబడి, తడి ఆరిపోగానే మళ్లీ గట్టిపడుతుంది.
3. అలాగే **"మృత్పిండ బుద్ధి కలవారు"** కూడా గురూపదేశం ఉన్నంత వరకూ పండితులుగా చెలామణి అయి, వారి ఉపదేశాలు ఆగిపోగానే మూర్ఖుల జాబితాలోకి చేరతారు.

పైన పేర్కొన్న శిష్యుల్లో రెండు వర్గాలవారు సరైన గురువు లభిస్తే మేధావులుగా మారతారు. ఇలాంటి సందర్భాల్లోనే గురు కటాక్ష బలం అర్థం అవుతుంది. ఆదిశంకరుల శిష్యరికం చేసినవారిలో పద్మపాదుడు గురు కటాక్షానికి పాత్రుడైనట్టుగా జీవితచరితం చెబుతోంది.

ఈ మూడు విధాల శిష్యులు కాకుండా మేష, మహిష జాతి శిష్యులు కూడా ఉన్నారు.

1) **"మహిషం"** ఇది నీటిగుంటలో దిగితే అడ్డదిడ్డంగా తొక్కి మొత్తం నీటిని బురదమయం చేస్తుంది. ఆ నీరు ఇతరులకు ఉపయోగ పడకుండా చేస్తుంది. అదేవిధంగా మహిష జాతి శిష్యుడు తాను చదువుకోకపోగా క్రమశిక్షణను ఉల్లంఘించి తోటి విద్యార్థులను కూడా చెడగొడతాడు.

2) **"మేషం(మేక)"** ఇది చాలా చురుకైన జంతువు. నీటిని కెలక్కుండా ఒడ్డున నిలబడి తాగుతుంది. అలాంటి శిష్యులు వినయంగా విద్యాబుద్ధులు నేర్చుకుని పేరు ప్రతిష్ఠలు

సంపాదించుకుంటారు.

శంకర భగవత్పాదులవారు తమ వివేక చూడామణి గ్రంథంలో బ్రహ్మవిద్యకు మేధావి, విద్వాంసుడు, మంచి ఊహకలవాడు, విచక్షణా జ్ఞానసంపన్నుడుగా ఉన్నవారే అధికారిగా ఉండాలని తెలియజేశారు. ఇలాంటి ఉత్తమ లక్షణ సంపన్నులే ఆ విద్యను పొందేందుకు అర్హులు అవుతారు.

గురువుల్లో సాధారణ గురువులు, సద్గురువులు అని రెండు రకాలు. 1) **"సాధారణ గురువులు"** వీరు అక్షరదాతలు మాత్రమే 2) **"సద్గురువులు"** వీరు ముసలాగ్రబుద్ధులు, మృత్పిండ బుద్ధులు అయిన శిష్యులను కూడా అనుగ్రహించి విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకుల్ని చేస్తారు. ఇలాంటివారు మనకు చాలా తక్కువగా కనిపిస్తారు. శంకర భగవత్పాదులు, గౌడయతీంద్రులు, వేదవ్యాసమహర్షి, శ్రీరామకృష్ణ పరమహంస ఈ కోవకు చెందిన గురుదేవులుగా కీర్తిని అందుకున్నారు. వీరిని వేదాంత గురువులని సంబోధించారు. విద్యాదానం కన్నా వేదాంత విద్యోపదేశం చేయడం పవిత్రమైనది. గురువులుగా గుర్తింపుపొందిన వారిలో **"దాంబికులు ఎవరో సద్గురువులు ఎవరో తెలుసుకున్నాకే గురుస్వీకారం"** చేసుకోవాలి. సద్గురువుల కటాక్షం "అసతోమా సద్గమయ, తమసోమా జ్యోతిర్గమయ, మృత్యోర్మా అమృతంగమయ" అనే స్థితిని కల్పిస్తుంది.

**నేటి కాలంలో ఎవరు సద్గురువులు?**

**"మాతా ప్రథమో గురు: పితా ద్వితీయో గురు:"** ఈ ఇద్దరు తమ తమ బాధ్యతను మరచి పిల్లలను విద్యాలయంలో పడవేసి తమ బాధ్యత తీరిపోయిందను కుంటున్నారు. తల్లిదండ్రులు తాము ఎంత ఎక్కువ సంపాదిస్తే, అంత ఎక్కువ ఫీజు వసూలు చేసే విద్యాలయంలో చేర్పిస్తున్నారు. పిల్లల మార్కులు చూస్తున్నారు గాని, వారిలో మార్పు చూడడం లేదు. అందుకని తల్లిదండ్రుల కోరికల భారాన్ని పిల్లలపై మోపకుండా, వయస్సుకు తగినట్టుగా ఆట పాటలతో ఆనందంగా జ్ఞానార్జన, సంస్కారాలను పొందడానికి ఏ విద్యాలయంలో చేర్పించాలో ఆలోచించగల్గాలి.

ఇక ఉపాధ్యాయులు ఎలా ఉన్నారు ? ఉపాధ్యాయులు బ్రతుకుదెరువు కొరకు ఉపాధ్యాయుడిగా కాకుండా, జీవితాదర్శంగా, జీవన వ్రతంగా పని చేయగల్గాలి. ఈ దిశలో ఆలోచిస్తున్న ఉపాధ్యాయులు అంతగా కనిపించడం లేదు.

అందుకని విద్యార్థి సమగ్ర వికాసం కొరకు పనిచేస్తున్న శ్రీ సరస్వతీ శిశుమందిరాల (విద్యాభారతి / శ్రీ సరస్వతీ విద్యాపీఠం) లాంటి సంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను తదనుగుణంగా మలుచుకునే ప్రయత్నం చేస్తున్నాయి. అందుకని అక్షరాభ్యాసానికి ముందు ఇలాంటి విద్యాలయాలను ఎంపిక చేసుకుని మీ పిల్లల భవిష్యత్తుకు చక్కని బాటను వేసుకోగల్గాలి. ★

**బాదేపల్లి :–** శ్రీ సరస్వతి శిశు మందిర్ బాదేపల్లి ఉన్నత పాఠశాలలో శిశు కేంద్రీయ విద్య (Kids play School) నూతన జాతీయ విద్యా విధానం అనుసరించి బోధనలో ఆటల ద్వార విద్య అనేది ముఖ్యాంశం. దీని కోరకై శిశువాటిక (ప్రీ-ప్రైమరీ విభాగం) లో వివిధ ఆట వస్తువులు కొనుగోలుకై రూ॥50,000/- అక్షరాలా యాభై వేల రూపాయలు విరాళం అందించిన శ్రీ కొండూరు పాండు వారి సతీమణి శ్రీమతి కొండూరు శశికళ గారికి పాఠశాల అధ్యక్షురాలు శ్రీమతి చిగుళ్లపల్లి పద్మలీల, పాఠశాల ప్రబంధకారిణి పెద్దలు నోములకృష్ణయ్య, ముచ్చర్ల శ్రీకాంత్, సుబ్బారావు, గ్రంధి హనుమంతురావు, చిగుళ్లపల్లి లక్ష్మీనారాయణ గారు అభినందనలు, పాఠశాల ప్రధానాచార్యులు వెంకటయ్య ధన్యవాదములు తెలిపారు. ★



రవీంద్రనగర్-నల్గొండ :- శ్రీసరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో సప్తశక్తి సంగం ★

# చదవడం-ఒక మంచి అలవాటు



– కొత్తపల్లి ఉమ,
ప్రాంత శిశువాటిక ప్రముఖ్, తెలంగాణ

(గత సంచిక తరువాయి భాగం ...)

**ప**ఠనపు ఆనందాన్ని పిల్లల్లో పంపించటం (వయస్సు 4 నుండి 8 సంవత్సరాలు)

చదవడం ఒక అద్భుతమైన అలవాటు. అది భాషా నైపుణ్యానికి, ఊహాశక్తికి, భావోద్వేగ బంధానికి బలమైన పునాది వేస్తుంది. శిశు దశ నుండే చదవడం ప్రారంభిస్తే జీవితాంతం నేర్చుకోవడంపై ప్రేమ పెరుగుతుంది.

ఇదిగో, 4 నుండి 8 సంవత్సరాల పిల్లలకు చదవడం పరిచయం చేయడానికి సరళమైన పద్ధతి.

**ప్రారంభంలో చేయవలసినవి**

- ఒక సొగసైన పఠన మూల సృష్టించండి– చిన్న టెంట్, మూలలో ఒక కుషన్ కార్నర్ లాంటి ప్రత్యేక స్థలం.
- రోజువారీ పఠన సమయం పెట్టండి– ఉదయం, నిద్రపోవడానికి ముందు, లేదా రాత్రి నిద్రకు ముందు సమయం ఉత్తమం.
- కథలతో ప్రేరణ పొందే ఆటలు ఆడనివ్వండి–పిల్లలు కథల పాత్రల వేషధారణలో ఉండటం, నటించడం ఇష్టపడతారు.
- కల్పిత కథలు మరియు వాస్తవ కథలు కలిపి చదవనివ్వండి–జంతువులు, గ్రహాలు, వాహనాలు, సేవకులు వంటి విషయాలు పిల్లల కుతూహలాన్ని పెంచుతాయి.
- మీరు కూడా చదవడం చూపించండి–మీరు పత్రికలు లేదా పుస్తకాలు చదవడాన్ని వారు చూసి నేర్చుకుంటారు.

ఈ వయస్సులో పిల్లలు స్వయంగా పదాలు చదవడం ప్రారంభిస్తారు, కథా నిర్మాణం, పాత్రలు, అంశాలు అర్థం చేసుకుంటారు. చదవడం ఇప్పుడు వారికి ఊహాశక్తికి, జ్ఞానానికి, ఆనందానికి మూలంగా మారుతుంది. వివిధ కథల ద్వారా వారి పదసంపద, అనుభూతి, దయ పెరుగుతాయి.

**పఠనాన్ని ప్రోత్సహించే మార్గాలు**

**1. కలిపి చదవడం - విడిగా చదవడం**

- రోజూ చదవండి – పిల్లలు స్వతంత్రంగా చదవ గలిగినా, వారికి పెద్దలు చదవడం చాలా ఇష్టం.
- వారు మీకు లేదా తమ అన్న/చెల్లెలుకు చదవనివ్వండి – ఇది ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది.
- పేజీలు లేదా వాక్యాలు మార్చి చదవండి.

**2. "సరైన స్థాయిలో" పుస్తకాలు ఎంచుకోండి.**

- చాలా సులభమో, చాలా కష్టమో కాకుండా – కొద్దిగా సవాలు ఉండే పుస్తకం ఉత్తమం.

**3. కథలపై చర్చించండి.**

- అర్థాన్ని పెంచే ప్రశ్నలు అడగండి:
- "ఆ పాత్ర ఎందుకు అలా చేసిందని అనుకుంటావు?"
- "నువ్వు ఉంటే ఏమి చేస్తావు?"
- "కథ నీవు ఊహించినట్లు ముగిసిందా?"
- పిల్లలతో కథను తమ మాటల్లో చెప్పమని ప్రోత్సహించండి.

**4. చదవడాన్ని నిత్యజీవితానికి అనుసంధానించండి.**

- వంటకాలు, మ్యాపులు, బోర్డులు, మెనూలు, కార్టూన్లు, సూచనలు చదవమని ప్రోత్సహించండి.
- వారికి నచ్చిన విషయాలపై పుస్తకాలు ఎంచు కోనివ్వండి.

**5. రోజువారీ అలవాటుగా మార్చండి.**

- 15-20 నిమిషాల ప్రశాంత పఠన సమయం పెట్టండి.
- చదివిన పుస్తకాలకు స్టిక్కర్ చార్ట్ ఉంచండి.
- లైబ్రరీలు, బుక్ స్టోర్స్‌కి తీసుకెళ్లండి–స్వేచ్ఛగా ఎంచుకోవడం ప్రేరణ ఇస్తుంది.

- కుతూహలాన్ని, ఊహాశక్తిని, కృషిని ప్రశంసించండి – కచ్చితత్వాన్ని మాత్రమే కాదు.

**కుటుంబ సభ్యుల పాత్ర**

**1. మీరు ఆదర్శం అవ్వండి.**

- మీరు పుస్తకాలు, పత్రికలు చదవడాన్ని పిల్లలు చూడాలి.
- మీరు చదివిన వాటి గురించి వారితో మాట్లాడండి – చదవడం సరదాగా అనిపించేలా చేయండి.
- తల్లిభాషలో కథలు చదవండి – భావోద్వేగ బంధం బలపడుతుంది.

**2. కుటుంబ కథా సమయం.**

- ప్రతి రోజు ఒక "స్టోరీ టైమ్" పెట్టండి – నిద్రకు ముందు లేదా భోజనం తరువాత.
- చిన్నగా, కానీ ప్రతిరోజూ చేయండి.
- తాతలు, అమ్మమ్మలు చెప్పే పాత (జ్ఞాపక) కథలు కూడా "చదవడం"లో భాగమే – ఊహాశక్తిని పెంచుతాయి.

**3. కలిసి చదవడం.**

- పాత్రలకు వేర్వేరు స్వరాలు, హావభావాలు ఉపయోగించండి.
- "ఇప్పుడు ఏమవుతుందనుకుంటావు?" వంటి ప్రశ్నలు అడగండి.
- పునరావృత పంక్తులు, పదాలు పిల్లలతో కలిసి చెప్పించండి.

**4. కథలతో సంప్రదాయాన్ని కలపండి.**

- కుటుంబ కథలు, పంచతంత్ర కథలు, సామెతలు చెప్పండి.
- పుస్తకాలలోని కథలతో వాటి అర్థం గురించి చర్చించండి.
- ఇది భారతీయ విలువలను ఆధునిక విద్యతో కలుపుతుంది.

**5. పుస్తకాలను బహుమతిగా ఇవ్వండి.**

- పుట్టినరోజులు, పండుగలలో పుస్తకాలను బహుమతిగా ఇవ్వండి.
- లోపల ప్రేమతో చిన్న నోట్ రాయండి – అది ఆ పుస్తకాన్ని ప్రత్యేకంగా మారుస్తుంది.

**6. ప్రశ్నలు అడగనివ్వండి.**

- కథలోని పండుగ, జంతువు, ప్రదేశం గురించి మాట్లాడండి.
- కథలకు సంబంధించిన ప్రదేశాలకు తీసుకెళ్లండి – పార్క్, జూ, మ్యూజియం వంటివి.
- పిల్లల కుతూహలాన్ని స్వేచ్ఛగా అనుసరించనివ్వండి.

**7. లైబ్రరీలు, బుక్ ఫేర్స్ సందర్శించండి.**

- కుటుంబమంతా కలిసి వెళ్లండి.
- పిల్లలే తమకు నచ్చిన పుస్తకాలు ఎంచుకునేలా చేయండి.
- రచయితలను, కథకులను కలవడం వారికి అద్భుతమైన అనుభవం అవుతుంది.

**8. చదవడాన్ని ఆనందంగా ఉంచండి.**

- తప్పులను ఎక్కువగా సరిచేయకండి – మొదట ఆనందంపై దృష్టి పెట్టండి.
- పిల్లలు చిత్రాలు చూస్తూ లేదా కథను తమ మాటల్లో చెబుతూ ఉన్నా, అది కూడా చదవడమే.
- ప్రతి చిన్న విజయాన్ని ప్రశంసించండి – నవ్వులతో, హత్తుకోవడంతో, మాటలతో.

**'పిల్లలు ప్రేమించే వాతావరణంలో కూర్చుని చదవడం నేర్చుకుంటే, జీవితాంతం పుస్తకాలను ప్రేమిస్తారు."** ★




శ్రీ సరస్వతీ శిశు మందిర్ అమరచింత పాఠశాల ఇకో క్లబ్ వర్క్ షాప్‌ను నిర్వహించిన విద్యార్థులు ★

## సమాజ ఉపయోగం కోసం
## 'అటల్ టింకరింగ్ ల్యాబ్' ద్వారా శిశుమందిర్ విద్యార్థుల ఆవిష్కరణలు

**సరస్వతీ నగర్ :-** విద్య కేవలం వ్యక్తిగత అవసరాలకే కాదు. ఆ విద్య తన చుట్టూ వున్న సమాజానికి, దేశానికి కూడా ఉపయోగకరంగా వుండాలి. విద్యాభారతి లక్ష్యాల్లో ఇది కూడా ఒకటి. దీనికి అనుగుణంగా ఆచార్యులు విద్యార్థులను శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలల్లో తయారు చేస్తున్నారు. విద్యార్థులు కూడా తాము చదువుకున్న చదువును కేవలం తమ వ్యక్తిగతానికే కాకుండా సమాజ ఉపయోగానికి కూడా ఉపయోగిస్తున్నారు.



ఇందులో భాగంగా శ్రీ సరస్వతీ శిశు మందిర్ సరస్వతీ నగర్ విద్యార్థులు "అటల్ టింకరింగ్ ల్యాబ్" ద్వారా సమాజానికి ఉపయుక్తమైన ఆవిష్కరణలను చేశారు. ఈ ఆవిష్కరణలను చూసి సమాజం మంత్రముగ్ధమయ్యింది. శ్రీ సరస్వతీ శిశు మందిరాల కేంద్రంగా సమాజం కోసం వస్తున్న ఆవిష్కరణలను మెచ్చుకుంటోంది.

**ఈ నూతన ఆవిష్కరణలో కొన్నింటిని చూద్దాం...**

1) **యశ్వంత్ 9th**

Flex sensors లను ఉపయోగించి

Flex Assist Medical Signaling Device అను ప్రాజెక్ట్ తయారు చేశాడు

ఇంటెన్సివ్ care unit లోని మాట్లాడలేని రోగులు ఈ పరికరం ఉపయోగించి.

అనువైన సిగ్నల్స్ బీప్ ద్వారా సహాయాన్ని పొందగలరు

2) **పూజ అని.విద్యార్థిని 10th**

స్మార్ట్ craddle ఫర్ వర్కింగ్ మదర్స్

Self controllable craddle

తన శిశువు ఆటోమేటెడ్ craddle లో ఉయ్యాలలో జోల పాటలు వినుకుంటూ ఆనందంగా ఊగుతూ ఉండగలడు ఇంతలో తల్లి తన పనులు చేసుకోగలదు.

(బేబీ కేర్ craddle)

3) **భీష్మశ్రీ 10th**

(Rescue with trigonometry and technology)

ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాల లో చిక్కుకున్న నిస్సహాయ స్థితిలో ఉన్న జనాలను ఈ టెక్నాలజీ ద్వారా సహాయాన్ని పొందగలరు.

త్రికోణమితి మరియు డ్రోన్ సహాయంతో హెల్ప్ క్యాంప్ నుండి ఆపద స్థలం యొక్క దూరం వైశాల్యం విస్తీర్ణం ఎత్తు కనుగొని స్థితిగతులు సరిగ్గా అంచనా వేసి

**ఫైర్ రెస్క్యూ టీమ్**

**లైఫ్ సేవింగ్ టీం**

**మెడికల్ అసిస్టెన్స్**

అంబులెన్స్ సర్వీస్ లకు సమాచారాన్ని అందించడం.

4) **Rudra gudepu 10th**

Railway platforms energy-efficient management system

తద్వారా రైల్వే ప్లాట్ఫారం మోడ్రనైజేషన్ with టెక్నాలజీ And energy సేవింగ్ ప్రతిపాదించడమైనది.

5) **Anji Naik 9th**

Smmall scale industries in-house purifier

కుటీర పరిశ్రమ / చేనేత కార్మికుల పనివేళ్లలో గాలి లోపల విస్తృతంగా నూలుపోగులు కనపడకుండా విస్తరించి శ్వాస ద్వారా కార్మికుల ఊపిరితిత్తుల లో చేరి దగ్గు అస్తమా వంటి బాధలు తగ్గించడం కోసం ఈ పరికరం.

5 లేయర్స్ ఫిల్టర్ తో గాలిని శుద్ధపరిచడమే కాకుండా పూర్తి గదిని నిమిషాల్లో సుగంధ పూరితం చేయగలదు.

నాణ్యత, తక్కువ ధర, సాధారణ రీతిలో పయోగించు కోగలగడం దీని విశిష్ఠత.

6) **కీర్తి చంద్రిక 10th**

52 బాలవైజ్ఞానిక ప్రదర్శన లో
Ai technology paina
PPT ప్రదర్శనను అందించడమే కాకుండా రాబోయే 10 సంవత్సరాల లో AI స్థితి రూపు దశ ఎలా ఉంటుంది అనే ప్రశ్నకు అనువుగా సమాధానం సభాముఖంగా వివరించి ప్రశంసలను పొందగలిగింది.



ఈ పాఠశాల విద్యార్థుల ప్రదర్శన లో భాగంగా Dist. కలెక్టర్ Smt. Harichandana Dasari I.A.S వినడం, మన శిశుమందిర్ విద్యార్థులను ప్రశంసించి అభినందించారు.

మాజీ ఎం.పి. హనుమంతరావు తమ అమూల్యమైన సమయాన్ని కేటాయించి శిశుమందిర్ సైదాబాద్ విద్యార్థుల **ఇన్నోవేటివ్ ఐడియాస్** ను వీక్షించారు. మెచ్చుకున్నారు.

7) **ఆదిత్య 10th**

RF ID access system
పాఠశాలలో విద్యార్థుల హాజరు(attendanc)
ఆచార్యుల హాజరు రిజిస్టర్ రూపంలో నమోదు చేయడం జరుగుతోంది..

ఈ ప్రక్రియ నీ RF ID access card technology ద్వారా సరళీకృతం చేసి ఎవరికి ఏ vibhan లో దాఖలా/ అనుమతి ఇవ్వడం ఇవ్వకుండా చేయడం ఈ ప్రాజెక్ట్ ద్వారా చేయగలం

8. Wheel Chair control with Joy stick
9. Wireless equipment Charger
10. Cattle Fire safety system.
11. Project name: weather monitoring vehicle using iot
12. Smart Glove (FlexAssist Medical Signaling Device)
13. iot home automation using android app
14. Adaptive Smart Grid Monitoring in Passen ger Platforms
15. RF ID access system (atendance monitoring system) ★

---

(6వ పుట తరువాయి భాగం ...)

విడుదలయ్యాక వనవాసీయుల స్వాతంత్ర్యోద్యమంలో ఉత్సాహం ద్విగుణీకృతమైంది. చివరి పోరాటానికి ముందు బిర్సా తీర్థయాత్రలు పూర్తి చేసుక వచ్చి రాంచీ సమీపంలోని బృందావనానికి చేరుకున్నాడు.

1898 లో చల్కద్ సమీపంలోని డుంచారీ కొండలలో అనుయాయులతో పెద్ద సభ నిర్వహించి ముందుగా 1899 క్రిస్మస్ రోజున దాడులు, తరువాత పోలీసుతానాలపై దాడులు చేయాలని ప్రణాళిక సిద్ధమైంది. బిర్సా తన సైన్యాన్ని మూడు భాగాలుగా విభజించి ముప్పేట దాడి కొనసాగించాడు. రాంచీ కమిషనర్ ఫీవర్స్, డిప్యూటీ కమిషనర్ ఫీల్డ్ ఇద్దరూ ఆంగ్ల సైనికులను వెంట బెట్టుకొని ఉద్యమ అణచి వేతకు పూనుకున్నారు. తుపాకీ గుళ్ళ వర్షం ముందు వనవాసీయుల బాణాలు, వడిసెలు నిలవలేక పోయాయి. బిర్సాముండా రోగోత్ అడవులలో ఉన్నాడన్న సంగతి తెలిసి పోలీసులు చుట్టుముట్టారు. బిర్సా అనుయాయులకు తాము అతని మిత్రులమని నమ్మించి మోసం చేసి బంధించారు. రాంచీ జైలులో ఉంచారు. 1900 జూన్ 6న బిర్సా కలరా వ్యాధితో మరణించాడని ప్రకటించారు. వాస్తవానికతడు విష ప్రయోగంతో మరణించాడు.


బిర్సా ముండా సాగించిన ఉద్యమం కారణంగా వనవాసీయులకు కౌలుదారీ చట్టాలు అమలులోకి వచ్చాయి. బిర్సాముండా చనిపోయినా ప్రజల హృదయాలలో స్థిరంగా నిలిచిపోయాడు. బిర్సా పేరు వినగానే జాతీయవాదుల ఒడలు పులకరిస్తుంది. 150 జయంతి ఉత్సవాల సందర్భంగా బిర్సా ముండా చరిత్రను ప్రతి ఒక్కరికి తెలియజెప్పి దేశభక్తి స్ఫూర్తిని రగిలించాలి. ★

పుస్తక పరిచయం

# పుస్తక దీపాలు!


శ్రీ సరస్వతీ విద్యాపీఠం ప్రచురణ


**పుస్తక పరిచయం :** అద్దేపల్లి నరసింహారావు



**ఉ**దయ తరగతి (జూనియర్ కె.జి.) నుంచి పదవ తరగతి దాకా **'సదాచారం'** పుస్తకాలు రచించిన విధానం వెనక లోతైన పరిశోధన, మేధోమథనం కనబడతాయి. ఒక్కో తరగతి మారుతున్న కొద్దీ పాఠ్యాంశాలలో లోతు, వైవిధ్యం పెరుగుతాయి. అన్నింటి లక్ష్యం మాత్రం ఒకటే. విద్యార్థి దశలోనే సంపూర్ణ వికాసానికి దారులు నిర్మించడం!

6వ తరగతి పుస్తకం **'వేదామృతం'**తో ప్రారంభం అవుతుంది. ఆ అమృత వాక్యాలు జ్ఞాపకం పెట్టుకుంటే విద్యార్థి జీవితం అద్భుత శిఖరాలను చేరుకుంటుంది. ఈ పుస్తకాలన్ని శ్లోకాలు, గేయాలు, పద్యాలు, పౌరాణిక గాథలు, మహనీయుల జీవిత విశేషాలు.. వీటి ద్వారా విద్యార్థి వ్యక్తిత్వాన్ని ఉన్నతంగా మలిచే ప్రయత్నం దిశలో రచించినవి . శాస్త్రీయ విజ్ఞానం పట్ల ఆసక్తిని పెంచే ప్రయోగం కూడా పుస్తక రచనలో ఉంది. సంకల్ప శక్తి, ప్రేమ, అహింస తదితర భావనలను పెంపొందించే కృషి అడుగడుగునా కనబడుతుంది. ప్రతి పుస్తకం మధ్య పుటలలో చిత్రాల ద్వారా మాతృభూమి పట్ల భక్తి, సామాజిక చైతన్యం, సంస్కృతి నిష్ఠలను వివరించారు. ఈ పుస్తకాలు దీపాలు... వాటి వెలుగులో పయనించిన ఎవరైనా చేరేది ఉజ్వల లక్ష్యాలకే!



| క్ర. సంఖ్య | విషయం | జూలై | ఆగస్టు | సెప్టెంబర్ | అక్టోబర్ | నవంబర్ | డిసెంబర్ | జనవరి | ఫిబ్రవరి |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | ప్రతిరోజు సూర్యోదయంకంటె ముందే నిద్రలేచాను. | | | | | | | | |
| 2. | లేవగానే మాతృభూమికి నమస్కరించాను. కరాగ్రే వసతే, సముద్రవసనే శ్లోకాలు పఠించాను. | | | | | | | | |
| 3. | కొంతసేపు యోగ/శారీరిక వ్యాయామం చేశాను. | | | | | | | | |
| 4. | స్నానం తదుపరి దేవున్ని పూజించాను. | | | | | | | | |
| 5. | ప్రసన్న చిత్తంతో అల్పాహారం చేశాను. | | | | | | | | |
| 6. | సమయం లోగా పాఠశాల చేరుకున్నాను. | | | | | | | | |
| 7. | ఏకాగ్ర చిత్తంతో పాఠశాలలో ప్రార్థన చేశాను. | | | | | | | | |
| 8. | పాఠాలు శ్రద్ధగా విని అర్థంకాని విషయాలను ఆచార్యుని అడిగాను. | | | | | | | | |
| 9. | సాయంత్రం ఇంటికి వచ్చిన తరువాత నాకు సంబంధించిన వస్తువులన్నీ సరియైన స్థానంలో పెట్టాను. | | | | | | | | |
| 10. | సాయంత్రం తోటి వారితో ఆటలాడుకున్నాను. | | | | | | | | |
| 11. | తరగతిలో ఇవ్వబడిన ఇంటిపనిని పూర్తిచేశాను. | | | | | | | | |
| 12. | రోజు భోజనమంత్రం చదివి భోజనం చేశాను. | | | | | | | | |
| 13. | విజ్ఞానమును పెంచే దూరదర్శన్ కార్యక్రమములను చూసాను. | | | | | | | | |
| 14. | ఇంటి పనులలో అమ్మకు, నాన్నకు సహకరించాను. | | | | | | | | |
| 15. | ఈ వారంలో ఒక పుస్తకం చదివాను. | | | | | | | | |
| 16. | నా బట్టలు నేనే ఉతుక్కున్నాను. | | | | | | | | |
| 17. | ఈ వారంలో ఇతరులకు నేను సహకారం చేసాను. | | | | | | | | |
| 18. | దినచర్య కార్యక్రమం ఒక రోజు ముందుగా యోజన చేశాను. | | | | | | | | |
| 19. | పాట, శ్లోకం, కథను జ్ఞప్తికి తెచ్చుకున్నాను. | | | | | | | | |
| 20. | ఇంటిలో వృద్ధులు/పెద్దవారికి సేవ చేశాను. | | | | | | | | |

### విద్యాభారతి ప్రణాళిక

విద్యాభారతి ప్రణాళికను అనుసరించి విద్యావేత్తలు పాఠశాల విద్యార్థుల కోసం 'సదాచారం' పేరుతో పుస్తకాలను రూపొందించారు. విద్యార్థులకు నైతిక, ఆధ్యాత్మిక విద్యను అందించే లక్ష్యంతో ఉదయ తరగతి (జూనియర్ కె.జి.) నుంచి పదవ తరగతి దాకా ఈ పుస్తకాలను తయారుచేశారు. ఈ పుస్తకాలను పరిచయం చేసే వ్యాసాలలో మూడింటిని ఇప్పటికే 'స్ఫూర్తి' పత్రిక వరసగా ప్రచురించింది. ప్రస్తుత చివరి వ్యాసం ఆరోతరగతి నుంచి పదవ తరగతి దాకా పుస్తకాల స్వరూప స్వభావాలను క్లుప్తంగా సూచిస్తుంది.

ఈ పుస్తకాలను ఉదయ తరగతి నుంచి పదవ తరగతి దాకా విద్యార్థుల కోసం రచించారు. అయితే... నిత్య విద్యార్థిగా ఉండాలన్న చైతన్యం ఉన్న పెద్దలు కూడా ఎప్పుడూ చదువుకుంటూ జ్ఞానాన్ని, విలువలనూ విస్తరించుకుంటూ వెళ్ళేందుకు అవసరమైన విజ్ఞానం, సమాచారం, సంస్కారం ఈ పుస్తకాలనిండా ఉన్నాయి.

### రచన

**ఆరవ, ఏడవ తరగతి పుస్తకాలు**

రచయిత్రి–శ్రీమతి విశాలక్షమ్మ, కర్నూల్ డి.ఐ.ఇ.టి. రిటైర్డ్ ప్రిన్సిపాల్

**8,9, 10వ తరగతి పుస్తకాలు**

శ్రీ సరస్వతీ విద్యాపీఠం తెలుగు పండితులు శ్రీమతి ముత్తేవి లక్ష్మి,

శ్రీ సరస్వతీ విద్యాపీఠం పూర్వ ప్రధానాచార్యులు డా॥ ముత్తేవి శ్రీనివాస్

సమన్వయం:–

శ్రీ అయాచితుల లక్ష్మణరావు,

విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్రం–క్షేత్ర కార్యదర్శి

శ్రీ రావుల సూర్యనారాయణ

విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్రం–ప్రశిక్షణ ప్రముఖ్

### ప్రతుల కోసం

శ్రీసరస్వతీ విద్యాపీఠం, సాహిత్య విభాగం,

ఇం.నెం.6–3–597/ఎ/7, వెంకటరమణ కాలనీ, ఖైరతాబాద్, హైదరాబాద్–04.

ఫోన్.నెం.040–23316084, 9441866647లో సంప్రదించవచ్చు.


వెల: 6వ తరగతి పుస్తకం రూ॥80/–లు,

7వ తరగతి పుస్తకం రూ॥85/–లు.

8వ తరగతి పుస్తకం రూ॥80/–లు.


9వ తరగతి పుస్తకం రూ॥70/–లు.

10వ తరగతి పుస్తకం రూ॥70/–లు.



**నారాయణ పేట**:– డిసెంబర్ 16 విజయ దివస్ సందర్భంగా నారాయణ పేట శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో ప్రహార్ యజ్ఞం జరిగింది. ఇందులో 74 మంది బాలికలు, 70 బాలురు పాల్గొన్నారు. మొత్తం 79,490 ప్రహార్ లు చేశారు. ★

## శ్రీ రామకృష్ణ విద్యాలయంలో ఖమ్మం బాల సరస్వతీ సంస్కార కేంద్రాల "మిలన్"



ఖమ్మం జిల్లా సంబంధిత శ్రీ సరస్వతీ బాల సంస్కార కేంద్రాల మిలన్ కార్యక్రమం (గెట్ – టు – గెదర్) జరిగింది. ఖమ్మంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయం కేంద్రంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల కోసం చిత్రలేఖనం, కథనం, ఆటల పోటీలు నిర్వహించారు. వీటిల్లో విద్యార్థులంతా చురుగ్గా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఖమ్మం విభాగ్ అధ్యక్షులు దేవకి వాసుదేవ రావు, రామకృష్ణ విద్యాలయం కార్యదర్శి గన్నవరపు చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఇలాంటి కార్యక్రమాలు శ్రీ రామకృష్ణ విద్యాలయంలో నిర్వహిస్తామని పాఠశాల యాజమాన్యం ప్రకటించింది.

ఇక.. శ్రీ రామకృష్ణ విద్యాలయం ఖమ్మం ఆధ్వర్యంలో సంస్కార కేంద్రం జరుగుతోంది. అక్కడి విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ కేంద్రం కూడా నడుస్తోంది. ఇలా ఖమ్మం పట్టణంలో దాదాపు 15 సంస్కార కేంద్రాలు నిర్వహిస్తున్నారు. ★



సిరిసిల్లా :– శ్రీసరస్వతీ శిశుమందిర్ సిరిసిల్లా పాఠశాలలో మాతృహస్త భోజనం ★




కళ్యాణదుర్గం :– శ్రీ సరస్వతీ శిశుమందిర్ కళ్యాణదుర్గం పాఠశాలలో అఖిల భారత ధర్మజాగరణ ప్రముఖ్ శ్రీ శ్యామ్‌కుమార్ గారితో ఆచార్య బృందం ★

# భారతీయ కుటుంబానికి మహిళే మూలస్తంభం : మధుశ్రీ సంజీవ్ సావ్ జీ



విద్యా భారతి అఖిల భారతీయ కార్యదర్శి శ్రీమతి మధుశ్రీ సంజీవ్ సావ్ జీ తెలంగాణలో నాలుగు రోజుల పాటు పర్యటించారు. వీరితో పాటు తెలంగాణ ప్రాంత కార్యదర్శి శ్రీమతి అనఘా వేంకట లక్ష్మీ కూడా పర్యటనలో వున్నారు. మొదటి రోజున వారు ఆదిలాబాద్ విభాగ్ లో భాగమైన బజారహత్నూరు పాఠశాల, ముథోల్ పాఠశాల, ముథోల్ సేవాబస్తీలో,ముథోల్ ఆచార్యవర్గలో, ఆదిలాబాద్ శిశు మందిర్ ఉన్నత పాఠశాల సంచాలితంగా కొత్తూరులో నిర్వహిస్తున్న సేవాబస్తీలో, శివరాంపల్లిలోని వీకర్ సెక్షన్ కాలనీలోని సేవాబస్తీలో జరిగిన సప్తశక్తి సంగమాల్లో పాల్గొన్నారు. జరిగిన సప్త శక్తి సంగంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి విచ్చేసిన మాతృమూర్తులకు మార్గనిర్దేశనం చేశారు. కార్యక్రమం చివర్లో ఆదర్శ మహిళలు, ఉమ్మడి కుటుంబ వ్యవస్థను కాపాడుతున్న మహిళలకు సన్మానాలు చేశారు. ఆఖరుకు మహిళలందరితో ప్రతిజ్ఞ చేయించారు.

**బజారత్నూరు పాఠశాలలో...**

ఆరెస్సెస్ సంఘ కార్య శతాబ్ది సందర్భంగా విద్యా భారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్ సప్తశక్తి సంగమ కార్యక్రమం నిర్వహించాలని తలపోసిందని శ్రీమతి మధుశ్రీ సంజీవ్ సావ్ జీ వివరించారు. శిశు మందిరాలు సమాజ పోషితం కాబట్టి, సమాజం కోసం నిత్యం ఆలోచించే సంస్థ శ్రీ సరస్వతీ శిశు మందిర్ అని తెలిపారు. అందుకే అనేక కార్యక్రమాలు చేస్తూ.. విద్యతో పాటు ఆధ్యాత్మికం, స్వదేశీ, స్వభూష, పర్యావరణం, పౌర విధులు మొదలైన అంశాలపై అవగాహన కలిగిస్తోందని వివరించారు. దేశ వికాసంలో కుటుంబ వ్యవస్థ చాలా కీలకమని, పిల్లల అభివృద్ధిలో తల్లి పాత్ర చాలా వుందన్నారు. స్త్రీలో కీర్తి, శ్రీ, వాక్కు, స్మృతి, మేధా, ధృతి, క్షమా అనే శక్తులున్నాయని వివరించారు.

ఈ సందర్భంగా సప్త శక్తి సంగం యొక్క ప్రాధాన్యతను, ఆవశ్యకతను వివరించి చెప్పారు. భారత దేశంలోనే కుటుంబ వ్యవస్థ అనేది వుందని, అందులో మహిళ పాత్రే అత్యంత కీలకమని నొక్కి చెప్పారు. కుటుంబంలోని పిల్లలకు ఇతిహాస గాథలు, దేశభక్తుల గాథలను వివరిస్తూ వుండాలని ,దీని ద్వారా దేశభక్తులుగా తయారవుతారని తెలిపారు.

**ఆదిలాబాదులో...**

ఇక.. ఆదిలాబాద్ లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల సంచాలితంగా కొత్తూరులో సంస్కారం కేంద్రం నడుస్తోంది. ఈ సంస్కార కేంద్రం ఆధ్వర్యంలో సప్తశక్తి సంగం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమతి మధుశ్రీ సంజీవ్ సావ్ జీ హాజరయ్యారు. ఈ సందర్భంగా కుటుంబ వ్యవస్థ గురించి, పిల్లల పెంపకం గురించి, మహిళా శక్తి గురించి వివరించారు.

మహిళల మనస్సులు విస్తారంగా వుంటేనే కుటుంబ వ్యవస్థ అనేది సవ్యంగా సాగుతుందని, వివాహ వ్యవస్థ అనేది కేవలం ఒక్క భారత్ లోనే వుందన్నారు. దీనిని అస్తవ్యస్తం చేయడానికి కొన్ని శక్తులు పనిచేస్తున్నాయని, దానిని తుత్తునీయలు చేయాలని సూచించారు.మహిళ భారత సమాజంలో మనకు సంపత్తి అని, అదే విదేశాల్లో విపత్తి అని అభివర్ణించారు. మన వాక్కులోనే పిల్లల పెంపకం దాగి వుంటుందని, పిల్లల్ని విపరీతంగా కొట్టడం, తిట్టడం చేయవద్దని, దీని ద్వారా వారి మెదడుపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు.కుటుంబ సభ్యులందరూ కలిసి సంవత్సరంలో కనీసం ఒక్కసారైనా తీర్థక్షేత్రాలను సందర్శించాలని, మన ధార్మిక వ్యవస్థను పిల్లలకు విడమరిచి చెప్పాలని సూచించారు.

దీంతో కుటుంబం బాగుంటుందని అన్నారు.

ఇక.. ఈ సమావేశంలో విద్యాపీఠం ప్రాంత కార్యదర్శి శ్రీమతి అనఘా వేంకట లక్ష్మీ కూడా మాట్లాడారు. కొత్తూరు గ్రామంలో ప్లాస్టిక్ ను అస్సలే వాడొద్దని, పూర్తిగా నిషేధించాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పూర్తిగా అనర్థం వస్తుందన్నారు. ప్లాస్టిక్ వల్ల వాతావరణంలో కూడా మార్పులు వస్తున్నాయని, దీని ప్రభావం వ్యవసాయ క్షేత్రంపై కూడా పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సెల్ ఫోన్ల వల్ల కూడా కుటుంబంలో ఇబ్బందులు వస్తున్నాయని, దీనిపై జాగ్రత్త వహించాలన్నారు. కుటుంబంలో తల్లి ప్రభావమే అధికంగా వుంటుందని, తల్లిలో రావాల్సిన మార్పులు వస్తే.. కుటుంబమే ఇబ్బందుల్లో పడుతుందన్నారు., స్త్రీకి అనంతంగా శక్తి దాగుంటుందని, శ్రీ కృష్ణుడు భగవద్గీతలో కూడా దీని గురించి ప్రస్తావించారని గుర్తు చేశారు.




## ముథోల్ సేవా బస్తీలో...

ప్రపంచమంతా మన భారత్ వైపు చూస్తోందని మధుశ్రీ అన్నారు. ఇక్కడ మనము పాటిస్తున్న పండుగలు మరియు ఆచార, వ్యవహారములలో శాస్త్రీయత ఉంది . వీటి వైపు పరిశోధనలు కూడా జరిగాయి , ఇంకనూ జరుగుతున్నాయని తెలిపారు. కుటుంబముతో కలిసి భోజనము చేయడం , దీపారాధన చేయడం మన కుటుంబములో అందరికి అలవాటు చేయాలని సూచించారు. కుటుంబంలో మహిళదే ప్రధాన పాత్ర అని, ఆమెదే అధిక ప్రాధాన్యత అని అన్నారు.

ప్రాంత కార్యదర్శి శ్రీమతి అనఘా వేంకట లక్ష్మి మాట్లాడుతూ......ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని కీలక సూచన చేశారు. ప్లాస్టిక్ లో ఉన్న రసాయన కారకాల ద్వారా కాన్సర్ వస్తుందన్నారు. ప్లాస్టిక్ భూమిలో కరుగని కారణముగా భూమి తాపము పెరిగిపోతోందని, దీనివల్ల ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి కూడా మంచిది కాదని హెచ్చరించారు. కుటుంబం సవ్యంగా సాగాలంటే మాతృమూర్తుల పాత్రే ప్రధానమని, పిల్లల పెంపకంలోనూ మహిళలదే ప్రధాన పాత్ర అని తెలిపారు.

## శివరాంపల్లిలోని వీకర్ సెక్షన్ కాలనీలో...

విద్యాభారతి అఖిల భారత కార్యదర్శి మాతృమూర్తి డాక్టర్ మధుశ్రీ సంజీవ్ సావ్ జీ మాట్లాడుతూ....... సేవా బస్తీలోని సంస్కార కేంద్రంలో తనకు పూర్తిగా సమరసత కనిపిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. సంస్కార కేంద్ర బాల బాలికల వేషధారణ ఇక్కడ అందరికి స్ఫూర్తి అని తెలిపారు. భారత్ లో అంతటా శిశు మందిరాల్లో, సంస్కార కేంద్రాలలో " సప్త శక్తి సంగం" కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. అనేక రంగములలో మహిళలు ముందున్నారని, గతంలోనూ స్వాతంత్ర్యోద్యమంలో మహిళలు ముందున్నారని అన్నారు. ఝాన్సీ లక్ష్మి బాయి , రాణి రుద్రమ దేవి , రాణి అహల్య భాయి హెల్కర్ మొదలగు ఎందరో వీర నారీమణులు చరిత్రలో ఆదర్శంగా నిలిచిపోయారని ఉదహరించారు. కుటుంబములో మహిళల పాత్ర చాలా గొప్పది . సమాజానికి ఒక ఆదర్శ కుటుంబంగా మన మన కుటుంబాలు నిర్మాణము కావాలని పిలుపునిచ్చారు. ఈనాడు ప్రపంచము అంతయూ మన భారతీయ కుటుంబ విలువలను గుర్తించిందని హర్షం వ్యక్తం చేశారు.

ఇక.. ప్రాంత కార్యదర్శి అనఘా వేంకట లక్ష్మీ మాట్లాడుతూ.. ..శిశు మందిరములు విలువలు కలిగిన సమాజాన్ని నిర్మాణము చేయడానికి విద్యారంగములో సేవలు అందిస్తున్నాయని పేర్కొన్నారు .పర్యావరణము కాపాడే బాధ్యత మొదట మన గృహము నుండి మొదలు కావాలన్నారు . కాబట్టి ప్లాస్టిక్ వస్తువుల వినియోగం అంచెలుఅంచెలుగా తగ్గించాలని సూచించారు. ★

వార్తలు






## శ్రీసరస్వతీ శిశు మందిర్ విద్యార్థులకు ఖేల్ కూద్ పోటీలు–వనపర్తి

వనపర్తి గద్వాల జిల్లాలకు సంబంధించి శ్రీసరస్వతీ శిశు మందిర్ విద్యార్థులకు ఖేల్ కూద్ ఆట పోటీలు వనపర్తి కేడిఆర్ నగర్ పాఠశాలలో నిర్వహించారు. వనపర్తి, గద్వాల, పెద్దమందడి, అమరచింత పాఠశాలల విద్యార్థులు దాదాపు 200 మంది విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, చదరంగం పోటీలలో పాల్గొన్నారు .విజేతలను శ్రీసరస్వతీ విద్యాపీఠం జిల్లా అధ్యక్షుడు సూర్యనారాయణ, కోశాధికారి గట్టుమీది భానుప్రసాద్, కార్యదర్శి అరవింద్ ప్రకాష్, యెల్ల భాస్కర్, శరత్, కిషోర్ వివిధ పాఠశాలల ప్రధానాచార్యులు, మాతాజీలు ఆచార్యులు అభినందించారు. ★

---




**నారాయణఖేడ్:**–శ్రీ సరస్వతీ శిశు మందిర్ నారాయణఖేడ్ పాఠశాలలో 2006–2007 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాఠశాలకు 4 TV లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ ఆచార్యులు, పూర్వ ప్రబంధకారిణి సభ్యులు కూడా పాల్గొన్నారు. పాఠశాల ప్రబంధకారిణి సభ్యులు ధన్యవాదాలు తెలియచేసారు. ★

---

## శ్రీసరస్వతీ శిశుమందిర్ పాఠశాల–పాల్వంచ–మాతృహస్త భోజనం



తల్లి–బిడ్డల మధ్య ఉన్న అనుబంధాన్ని మాటల్లో వివరించడం అసాధ్యం. తల్లి తన బిడ్డతో గడిపిన చిన్న చిన్న క్షణాలే ఆ బిడ్డకు అపారమైన ఆనందాన్ని ఇస్తాయి. ముఖ్యంగా తల్లి తన బిడ్డతో కలిసి పాఠశాలలో గడిపి, స్వయంగా భోజనం తినిపించినప్పుడు ఆ బిడ్డ ముఖంలో కనిపించే ఆనందం అమూల్యమైనది.

ఈ పవిత్రమైన తల్లి–బిడ్డల అనుబంధాన్ని జరుపుకునే ఉద్దేశ్యంతో పాఠశాలలో “మాతృహస్త భోజనం” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని తమ పిల్లలతో కలిసి భోజనం చేస్తూ, సరదాగా ఆటలలో పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణమంతా ఆప్యాయతతో, ఆనందభరితమైన వాతావరణాన్ని సృష్టించింది. ఈ కార్యక్రమంలో 180 మంది పాల్గొన్నారు. ★

---

**ఉపాధ్యాయుడు జాతీయ సంస్కృతికి నిపుణుడైన తోటమాలి, అతడు సంస్కారాల వేళ్ళకు ఎరువు వేస్తాడు. తన నిరంతరం పరిశ్రమ ద్వారా వానిని నీరుపోసి తడిపి వానికి మహాప్రాణ శక్తులను ప్రసాదిస్తాడు – అరవిందులు**

## శ్రీ శారదాధామం కేంద్రంగా పది రోజుల పాటు "ఆంగ్ల సంభాషణా వర్గ"

ఆంగ్ల భాషా బోధన, మాట్లాడటం, తరగతి గదిలో భాషా బోధనను సమన్వయం చేయడంపై శ్రీ శారదా ధామం కేంద్రంగా డిసెంబర్ 17 నుంచి 28 వ తేదీ వరకు "ఆంగ్ల సంభాషణా వర్గ (Spoken English) వర్గ జరిగింది. మొత్తం 11 రోజుల పాటు ఈ వర్గ సాగింది.





ఈ వర్గ ప్రారంభ సమయంలో శ్రీ సరస్వతీ విద్యాపీఠం ప్రాంత అధ్యక్షులు ఆచార్య తిరుపతి రావు, ప్రాంత సంఘటనా కార్యదర్శి పతకమూరి శ్రీనివాసరావు, ప్రాంత కార్యదర్శి శ్రీమతి అనఘా వేంకట లక్ష్మి వర్గలోని ఆచార్యులకు మార్గదర్శనం చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాష అనేది ఒకరితో ఒకరు సంభాషించడం ద్వారా వస్తుందని, అత్యంత సులభతరమైన ఇంగ్లీష్ భాష అని అన్నారు. ఇందులో స్పోకన్ ఇంగ్లీష్ లోని మెలకువలు, నిత్యం వాడే పదాలు, అందులో వాడే వ్యాకరణం మొదలైనవి సులభంగా అర్థమయ్యే రీతిలో ఇందులో బోధన చేశారు. అయితే.. ఆచార్యులు నిరంతరం తరగతిలో స్పోకెన్ ఇంగ్లీష్ జరిగేలా చూడాలన్నారు.

ఇక.. ఈ వర్గలో ఆంగ్ల బోధనలో, ఆంగ్లం వ్యాకరణలో అత్యంత నిపుణతను సాధించిన రాగిరెడ్డి మంగారెడ్డి (SCERT, faculty), దేవభక్తుని మాధవీ లత (ఓయూలో ఆంగ్ల ఆచార్యులు), రిటైర్డ్ బ్యాంకు అధికారి, స్పోకెన్ ఇంగ్లీషులో నిపుణులైన జగ్గారావు ఆచార్యులకు ఆంగ్ల సంభాషణా వర్గలో రిసోర్స్ పర్సన్స్ గా, బోధకులుగా వున్నారు. ఈ సందర్భంగా స్పోకెన్ ఇంగ్లీష్, ఆంగ్ల భాషను నైపుణ్యం చేసుకునే పద్ధతులు, వాటిని అనర్గళంగా మాట్లాడే పద్ధతికి జోడించడం, వీటన్నింటినీ తరగతి గదిలోకి అన్వయం చేయడంపై కూడా మార్గదర్శనం చేశారు. ప్రతి రోజూ ఒక్కొక్కరుగా, ఇద్దరుగా, బృందాలుగా ఏర్పర్చి, చెప్పిన విషయాలను పునరావృత్తం చేయించారు. చివరి రోజున ఆచార్యుల తరగతి గదుల పరిశీలన, సెమినార్, డెమో రూపంలో పరిశీలన చేయడంతో వర్గ ముగిసింది. ★

## శ్రద్ధాంజలి



శ్రీ సరస్వతీ శిశు మందిర్ లక్ష్మీదేవిపల్లి (ఇందిరానగర్ ) పాఠశాల పూర్వ కార్యదర్శి గారు కీర్తిశేషులు శ్రీ చొప్పదండి వీర బ్రహ్మాచారి గారు 10.12.2025 బుధవారం తెల్లవారుజామున స్వర్గస్తులైనారు. వీరు 1998 నుంచి 2018 వరకు కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతునని కోరుకుంటూ లక్ష్మీదేవిపల్లి శిశుమందిర్ శ్రద్ధాంజలి ఘటించింది. ★



శ్రీమతి రామరాజు కనకదుర్గ గారు శ్రీ సరస్వతీ విద్యాపీఠంలో 39 సంవత్సరాలు సత్తెనపల్లి, కేశవనగర్ పాఠశాలల్లో ప్రధానాచార్యులుగా సేవలందించారు. అనారోగ్యంతో బాధపడుతు డిసెంబర్10, బుధవారం రాత్రి 7.22 నిమిషముల కు తుది శ్వాస విడిచారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటూ సత్తెనపల్లి, కేశవనగర్ శిశుమందిర్ శ్రద్ధాంజలి ఘటించింది. ★




శ్రీ సరస్వతీ విద్యా పీఠం ఆధ్వర్యంలో కుషాయిగూడలో జరిగిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో, సికింద్రాబాద్, శ్రీనివాసనగర్‌లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలకు చెందిన 4వ తరగతి విద్యార్థి ఓనమల జశాంక్ 400 మీటర్ల పరుగు పందెంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ప్రథమ స్థానం (First Place) సాధించారు. ఈ చిన్నారి విద్యార్థి చూపిన పట్టుదల, వేగం అందరి ప్రశంసలు అందుకుంది. ఈ విజయంతో పాఠశాలకు కీర్తిని తెచ్చిన జశాంక్‌ను పాఠశాల కమిటీ, సమితి సభ్యులు, మరియు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. విద్యతో పాటు క్రీడల్లో ప్రతిభ చూపుతున్న విద్యార్థులకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వారు ఈ సందర్భంగా తెలిపారు.



బాలాపూర్ :- క్రీడలతో దేహదారుఢ్యం, మానసిక ఆరోగ్యం బాగుంటాయని నల్గొండ జిల్లా రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖ మాజీ రిజిస్ట్రార్ కురుమల్ల మోహన్ విద్యార్థులకు సూచించారు నాదర్‌గుల్‌లోని విద్యా భారతి విజ్ఞాన కేంద్రం ఆవరణలో శ్రీ సరస్వతీ విద్యాపీఠం భాగ్యనగర్ విభాగ్ రెండు రోజుల పాటు నిర్వహించిన అథ్లెటిక్స్, ఖోఖో, వాలీబాల్, బాడ్మింటన్ క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిలో క్రీడలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. శ్రీ సరస్వతీ విద్యాపీఠం భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు పి.బన్సల్, కార్యదర్శి వి.రవీంద్రశర్మ మాట్లాడుతూ.. విద్యతో పాటు క్రీడలు అవసరమన్నారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వీబీవీకే నాదర్‌గుల్ అధ్యక్షుడు రమేష్ గుప్తా, ప్రధానోపాధ్యాయుడు తదితరులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతి అందజేస్తున్న మోహన్ తదితరులు.

RNI No. : 32283
SPHOORTHY (MONTHLY)
Volume : 50 Issue : 01
January - 2026

Postal Reg. No. : D/RNP/HCD-1204/2024-26
Published on 25th of Every Month
Posted on 29th & 30th Every Month
Posting at BPC-IV Partika Channel, Nampally, Hyderabad-01




శ్రీవిద్యారణ్య ఇంటర్‌నేషనల్ స్కూల్ బండ్లగూడ జాగీర్, హైదరాబాదు, విద్యాభారతి అఖిల భారతీయ రోలర్ స్కేటింగ్ స్పర్ధలు రత్లామ్ మధ్యప్రదేశ్‌లో తేది:07.12.2025 నుండి 09.12.2025 వరకు జరిగాయి. స్విస్ విద్యార్థులు చి॥ప్రిశింజయ్ రాచకొండ U/14-Boys, చి॥ శ్రేష్ఠారెడ్డి U/17-Girls, చి॥విన్నమాల, చి॥కె.చరన్ U/17-Boys, పాల్గొన్న మూడు అంశాలలో పతకాలు సాధించి విద్యాభారతి నుండి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీలలో పాల్గొనబోతున్నారు. చిరంజీవులను మరియు వారిని సమర్థులుగా తయారు చేసిన శిక్షకుడు మోంగ్యానాయక్‌ను యాజమాన్యం అభినందించినది.

కోరుట్లలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యార్థి గంద్ర నరహరి తండ్రి రామ్మోహన్ ఇటీవల జరిగిన SGF U/17రాష్ట్రస్థాయి KHO-KHO క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి 21-12-2025 తేదీ నుండి ఉత్తరప్రదేశ్లోని అయోధ్యలో జరిగే జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక అయ్యారు. ఈ కార్యక్రమంలో అండర్ 17 ఖో-ఖో పోటీలలో రాష్ట్రస్థాయిలో మంచి ప్రదర్శనను ఇచ్చి జాతీయస్థాయిలో ఎంపికైనందుకు నరహరి మరియు తండ్రి రామ్మోహన్ గారిని సన్మానించడం జరిగింది ఈ ఎంపిక పట్ల ప్రబంధకారిణి, సమితి మరియు ప్రధానోపాధ్యాయుడు ఆచార్యులు మరియు మాతాజీలు అభినందనలు తెలియజేశారు.